జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 2 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 39 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

## ‘బ్లూ-గ్రీన్’ సిటీగా అమరావతి

- అమరావతిలో ప్రభుత్వం, రైతులు చూపిన చొరవ మధ్యవర్తిత్వ విజయమే: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- అమరావతి గ్లోబల్ సిటీ కాబోతోంది
- ఏపీలో గొప్ప మధ్యవర్తిత్వ సంస్కృతిని పెంచుదాం
- విశాఖ కూడా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతోంది
- విజయవాడలో ‘మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు’లో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్



**అమరావతి**

న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ప్రత్యామ్నాయం కాదని, ఓ ప్రాధాన్యాంశమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఉద్ఘాటించారు. మధ్యవర్తిత్వం భారతీయులు డీఎన్ఏలోనే ఉందని ఉదహరించారు. రెండు పక్షాలకు మేలు చేకూర్చేలా చేయడంలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. కోర్టులపై కేసుల - మిగతా3లో



## డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

- వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోదీ ధీమా
- “తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు
- కానీ ఎన్‌డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి
- డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు
- ఎన్‌డీఏ ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.

## దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

- విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి



**అమరావతి**

అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో ‘మధ్యవర్తిత్వం’పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ - మిగతా3లో

## ఇరాన్ ప్రతీకార దాడులతో భయం గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!



- ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తతలతో టెల్ అవీవ్‌లో భయానక పరిస్థితులు
- సైరన్ల మోత, పేలుళ్ల శబ్దాలతో బంకర్లలో తలదాచుకున్న జనం
- దాడుల ధాటికి దెబ్బతిన్న భవనాలు, రోడ్లపై చెల్లాచెదురుగా అద్దాలు
- ఆస్తి నష్టం జరిగినా ప్రాణాలతో బయటపడ్డామని స్థానికుల ఊపిరి
- యుద్ధం ఆగాలని, శాంతి నెలకొనాలని కోరుకుంటున్న పౌరులు

## మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా టిటిడి స్థానికాలయాల మూత



**తిరుపతి**

చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని టిటిడి స్థానికాలయాలను మార్చి 3వ తేది మూసివేస్తారు. తిరిగి మార్చి 3వ తేది రాత్రి ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. మార్చి 3వ తేది మంగళవారం మధ్యాహ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం, శ్రీ శ్రీనివాస ఆలయాలను మంగళవారం ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి, పుణ్యహవచనం ఇతర కైంకర్యాల అనంతరం సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 తెరిచి, శుద్ధి, పుణ్యహవచనం ఇతర కైంకర్యాల అనంతరం రాత్రి 9 గంటలకు సర్వదర్శనానికి అనుమతిస్తారు. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, తిరుపతిలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామివారి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. నారాయణవనంలోని శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి, కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి, నాగలాపురంలోని - మిగతా3లో

## నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం




- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంపై దివ్యాంగులు హర్షం
- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు
- కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్న దివ్యాంగ సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ నారాయణస్వామి

**అమరావతి**

ఏపీలో నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మొదలైంది. రాష్ట్రంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వం నిన్న(శనివారం) ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు స్త్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, వీటిలో దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం వర్తింపజేసింది. 40 శాతం, అంతకంటే ఎక్కువ శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని పేర్కొంది. గత ఏడాది డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు వారికి ఇంద్రధనస్సు పేరిట ఆరు పథకాలు - మిగతా3లో



## లెబనాన్‌లోని భారతీయులకు అత్యవసర హెచ్చరిక

- ప్రయాణాలు మానుకోవాలని ఎంబసీ సూచన
- ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు
- లెబనాన్‌లోని భారతీయులకు ఎంబసీ కీలక సూచనలు

## మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం

- అక్రమ చొరబాటుదారులకు అండగా మమతా బెనర్జీ
- ఆమె అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం నుంచి బంగాల్‌కు విముక్తి కల్పించడమే మా లక్ష్యం
- బీజేపీ చీఫ్ నతిన్ నబీన్ కీలక వ్యాఖ్యలు
- “మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు



# 'బ్లూ-గ్రీన్' సిటీగా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

భారం ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో మధ్యవర్తిత్వాన్ని విస్మరించడం ఏ మాత్రం సహేతుకం కాదన్నారు. విజయవాడలో జరిగిన 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు'కు ఆయన హాజరయ్యారు.



### కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయి

" న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర. మధ్యవర్తిత్వం వల్ల అనేక కేసులు సులువుగా పరిష్కారం అవుతాయి. ప్రతి సమస్యకు కోర్టుకు రావడమే పరిష్కారం కాదు. కుటుంబ తగాదాల వల్ల కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయి. మధ్యవర్తిత్వం వల్ల న్యాయం జరుగుతుందని ఇరుపక్షాలకు నమ్మకం ఉండాలి. న్యాయవ్యవస్థపై ఎంతో నమ్మకంతోనే ప్రజలు కోర్టులకు వస్తున్నారు. కొన్ని కేసుల్లో కోర్టులు కూడా మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలి. మధ్యవర్తిత్వం అనేది ఇవాళ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. మధ్యవర్తిత్వం వల్ల కలిగే ప్రయోజనాలను అనేక దేశాల్లో చూశా. మలేషియాలోని లీగల్ బార్ చాలా కీలకంగా వ్యవహరిస్తోంది. మనదేశంలోనూ ప్రతి స్థాయిలో మధ్యవర్తిత్వం రావాలి. మనదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన దేశంలో పరిశ్రమలు, స్టార్టప్స్ పెరుగుతున్నాయి. వ్యాపారం, వాణిజ్య పరంగా అనేక వివాదాలు రావడం సహజం. అనేక రాష్ట్రాల్లో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తుంది. మధ్యవర్తిత్వం వహించే వారికి శిక్షణ ఇవ్వడం చాలా కీలకం." అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

### అందులో విజయవంతం కావాలంటే 3 అంశాలు

" మధ్యవర్తిత్వం ప్రపంచానికి భారత్ ఇచ్చే సందేశం. మధ్యవర్తిత్వానికి మూలాలు మన పురాణాల్లోనే ఉన్నాయి. మహాభారతంలో శ్రీకృష్ణుడు మొదటి మధ్యవర్తి. కురుపాండవుల యుద్ధాన్ని ఆపేందుకు కృష్ణుడి రాయబారం మనకు తెలుసు. మధ్యవర్తిత్వం విఫలం కావడం వల్లే కురుక్షేత్రం జరిగింది. మధ్యవర్తిత్వం విఫలమైతే నాశనం తప్పదని చరిత్ర చెబుతోంది. మధ్యవర్తిత్వం విజయవంతం కావాలంటే 3 అంశాలు తప్పనిసరి. మధ్యవర్తిత్వంపై ఇరుపక్షాలకు పూర్తి నమ్మకం ఉండాలి. మధ్యవర్తి మాట్లాడే తీరు అనుసరించే పద్ధతి చాలా కీలకం. మధ్యవర్తుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి. మధ్యవర్తుల ఎంపిక పారదర్శకంగా ఉంటేనే ప్రజలు సంస్థను గౌరవిస్తారు. మధ్యవర్తిత్వంపై నమ్మకం పెరిగితే దేశవ్యాప్తంగా అనేక మార్పులు. ప్రపంచవ్యాప్తంగా నేడు మధ్యవర్తిత్వానికి ప్రాచుర్యం పెరుగుతోంది. మలేషియా, సింగపూర్‌లో మధ్యవర్తిత్వ ప్రక్రియను ప్రత్యక్షంగా చూశా. దేశం కోసం మధ్యవర్తిత్వం అని పిలుపునిచ్చా." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వెల్లడించారు.

### వ్యాపారవేత్తలూ కోర్టుల కంటే మధ్యవర్తిత్వానికే మొగ్గు

" మధ్యవర్తిత్వం ఇప్పుడు గొప్ప గమ్యస్థానానికి చేరుకుంటోంది. మధ్యవర్తిత్వం ఇప్పుడు గ్రామాలు, గృహాల వరకు చేరింది. మధ్యవర్తిత్వం వల్ల రైతుల సమస్యలు, భూ వివాదాలు పరిష్కారం. మధ్యవర్తిత్వం వల్ల జటిలమైన వివాదాలు కూడా పరిష్కారం అవుతాయి. అమరావతిలో ప్రభుత్వం, రైతులు చూపిన చొరవ మధ్యవర్తిత్వ విజయమే. వ్యాపారవేత్తలూ కోర్టుల కంటే మధ్యవర్తిత్వానికే మొగ్గు చూపుతున్నారు. వ్యాపార సంబంధాలు దెబ్బతినకూడదని వ్యాపారులు భావిస్తున్నారు. అమరావతి గ్లోబల్ సిటీ కాబోతోంది. విశాఖ కూడా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతోంది. అమరావతి, విశాఖ అభివృద్ధిలో న్యాయపరమైన అడ్డంకులు ఉండకూడదు. శిక్షణ ద్వారా మధ్యవర్తిత్వ నైపుణ్యాలు పెంచాలి. ఏపీలో గొప్ప మధ్యవర్తిత్వ సంస్కృతిని పెంచుదాం." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.

### దేశంలోనే అత్యుత్తమ న్యాయ నగరం

అంతకుముందు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో దేశంలోనే అత్యుత్తమ న్యాయ నగరాన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేషనల్ జ్యూడీషియల్ నిర్మాణం వల్ల అమరావతి జస్టిస్ హబ్‌గా మారుతుందన్నారు. అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీ, ఇంటర్నేషనల్ లా కౌన్సిల్ నిర్మాణానికి సహకరిస్తామన్నారు. మధ్యవర్తిత్వానికి గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించారు.

### 'బ్లూ-గ్రీన్' సిటీగా అమరావతి

" 2047 నాటికి భారత్ నెంబర్‌వన్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. మన దేశానికి యువత, టెక్నాలజీ పెద్ద బలం. మా చిన్నప్పుడు విద్యుత్ లేక అనేక ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ప్రతి భవనంపై విద్యుత్ తయారుచేసే స్థాయికి చేరాం. ఏపీలో నేషనల్ జ్యూడీషియల్ అకాడమీ నిర్మించడం మన అదృష్టం. అమరావతిలో జస్టిస్ సిటీ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తాం. విజయవంతమైన మధ్యవర్తిత్వానికి గౌరవ వేతనం ఇస్తాం. అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీ, ఇంటర్నేషనల్ లా కౌన్సిల్‌కు సహకరిస్తాం. అమరావతిలో మధ్యవర్తిత్వ కేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తాం. రాజధానికి 33 వేల ఎకరాలు ఇవ్వడమే మధ్యవర్తిత్వం విజయానికి ఉదాహరణ. అమరావతిని 'బ్లూ-గ్రీన్' సిటీగా నిర్మాణం చేస్తాం. మా నాన్న మధ్యవర్తిగా ఉండి అనేక సమస్యలు పరిష్కరించేవారు. వివాదాలు వచ్చినప్పుడు రాజీ మార్గానికి ఉన్న శక్తి నాకు తెలుసు. న్యాయం త్వరగా లభిస్తేనే అభివృద్ధి వేగవంతం అవుతుంది." అని చంద్రబాబు తెలిపారు.

' మన రాష్ట్రానికి ఇవాళ చరిత్రాత్మకమైన రోజు. రాజధాని అమరావతి గురించి సీజేఐకు వివరించాం. అమరావతి ప్రజా రాజధాని. మన పురాణాల్లో అమరావతి అనేది దేవతల రాజధాని. సీజేఐ ఇవాళ మొత్తం అమరావతిలో ఉన్నారు, చాలా సంతోషం. సీజేఐ తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఇక్కడకు వచ్చారు. రాజధాని కోసం రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు ఇచ్చారు. అమరావతిని గొప్ప నగరంగా నిర్మిస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా అమరావతిని తయారుచేస్తాం. అమరావతిలో ఉండేవారు 20 ఏళ్లు ఎక్కువగా జీవిస్తారు. కోర్టు కేసుల్లో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర." – సీఎం చంద్రబాబు

### మధ్యవర్తులకు గౌరవ వేతనం

కొందరు వ్యక్తులు అవసరం లేకుండానే కోర్టుకు వస్తున్నారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా వేల కేసులు పరిష్కారం అవుతాయన్నారు. మధ్యవర్తులకు గౌరవ వేతనం పెంచాలన్నారు. విజయవంతమైన కేసులో మధ్యవర్తికి రూ.3 వేల నుంచి రూ.10 వేలు ఓడిపోయిన కేసులో రూ.3 వేలు వరకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు.

## దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

-మొదటిపేజీ తరువాయి

అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషియల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. అందులో ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కూడా ఒకటి. ఫిబ్రవరి 24న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఉత్తర్వు జారీచేశారు. ప్రస్తుతం దివ్యాంగులకు మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, నాన్ స్టాప్, అంతర్‌రాష్ట్ర (ఇంటర్‌స్టేట్), సప్తగిరి ఎక్స్‌ప్రెస్ (తిరుమల ఘాట్‌లో తిరిగేవి), అల్ట్రా డీలక్స్ బస్సు సర్వీసుల్లోని టికెట్ ఛార్జీలో 50 శాతం రాయితీ ఇస్తున్నారు. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోని సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం ఉంది. తాజా ఉత్తర్వు నేపథ్యంలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా దివ్యాంగుల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తారు.

### రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులు

మిగిలిన నాన్‌స్టాప్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఇప్పుడున్నట్లే 50 శాతం రాయితీ కొనసాగుతుంది. రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఆర్టీసీకి వివరాలు అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో 2 లక్షల మంది దివ్యాంగులు మాత్రమే పాస్ వినియోగించుకుంటున్నారు.

### సంతోషం వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురంలోని చీ= సర్కిల్ వద్ద దివ్యాంగ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దివ్యాంగులకు ఇచ్చిన ఏడు వరాల్లో ఒక హామీని చంద్రబాబు అమలు చేశారని ఆనందం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న దివ్యాంగులకు నేడు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమాలు అమలు చేస్తూ అభివృద్ధికి దోహదపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులంతా రుణపడి ఉంటామన్నారు. ఉచిత బస్సు హామీ నెరవేర్చినందుకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో క్యాస్ట్ పాలిట్రిక్స్



**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అంశాలు చర్చకు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయాలు ఇప్పుడు విశ్వాసాలు, సంప్రదాయాల వైపు వెళ్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ప్రస్తుత వ్యూహాలపై రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఎందుకంటే గతంలో వీరి పాలసీ ఇలా ?ండేది కాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అన్ని వర్గాలను సమదృష్టితో చూసే లౌకిక విధానాన్నే అనుసరించింది. గతంలో బీజేపీతో పొత్తులో ఉన్న సమయంలో కూడా చంద్రబాబు నాయుడు మతపరమైన వివాదాలకు దూరంగా ఉండేవారు. అయితే ఇటీవలి కాలంలో ఆయన తీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా తిరుమల లడ్డూ వివాదం, ఆలయాల నిర్వహణ వంటి అంశాల్లో ఆయన తీసుకుంటున్న స్టాండ్ కమ్యూనల్ పాలిటిక్స్ కు దారితీస్తోందని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. పవన్ కల్యాణ్ సైతం సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో చేస్తున్న వ్యాఖ్యానాలు ఈ విమర్శలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మెజారిటీ వర్గమైన హిందువుల ఓట్లను ఏకీకృతం చేయడమే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.తమపై వస్తున్న మత రాజకీయాల విమర్శలను కూటమి నేతలు ఖండిస్తున్నారు. తాము ఏ మతానికి లేదా వర్గానికి వ్యతిరేకం కాదని, కేవలం హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే వ్యక్తులను, వ్యవస్థలను మాత్రమే ప్రశ్నిస్తున్నామని వారు వాదిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాల పై జరిగిన దాడులు, అపచారాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మౌనం వహించడమే తమ ఆగ్రహానికి కారణమని వారు చెబుతున్నారు. భక్తి భావం ఉన్న ఏ వ్యక్తికైనా తమ మతాచారాలు కలుషితం అవుతుంటే స్పందించే హక్కు ఉంటుందని, దీనిని రాజకీయంగా చూడటం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ సామాజిక వర్గం మొదటి నుండి వైఎస్ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత విశ్వాసాల కారణంగా ఆ వర్గంలో బలమైన పట్టు సాధించారు. ప్రస్తుతం కూటమి నేతలు చేస్తున్న వ్యాఖ్యానాలు జగన్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసేలా ఉండటంతో, అది తమ మతంపై దాడిగా క్రైస్తవ వర్గాలు భావించే ప్రమాదం ఉంది. చంద్రబాబు నాయుడు ఏ మతాన్నీ విమర్శించకపోయినా, ఆయన వేస్తున్న నిందలు జగన్ క్రైస్తవ మూలాలను తట్టిలేపేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల ఆ ఓటు బ్యాంకు మరింత గట్టిగా జగన్ వైపునకు మళ్లే అవకాశం ఉంది. క్రైస్తవ ఓటు బ్యాంకును పూర్తిగా జగన్ కు వదిలేయడం చంద్రబాబుకు ఇష్టం లేదు. గతంలో ఆయన హయాంలో కూడా క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు అందించారు. కానీ ఇప్పుడు హిందుత్వ ఎజెండాను బలంగా వినిపించడం వల్ల ఆ వర్గంలో అభద్రతా భావం ఏర్పడే అవకాశం ఉంది. దీనిని అధిగమించడానికి కూటమి నేతలు జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంటుంది. జగన్ ను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా మతపరమైన కోణంలో చూపిస్తే, అది ఇతర మైనార్టీ వర్గాలను కూడా దూరం చేసే ప్రమాదం పొంచి ఉంది. అందుకే తాము చేస్తున్న పోరాటం కేవలం ధర్మ పరిరక్షణ కోసమే తప్ప మరే ఇతర మతాన్ని కించపరచడానికి కాదని వారు పదేపదే చెబుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్న క్రైస్తవ, మైనార్టీ వర్గాలు చంద్రబాబు మాటలకు ప్రభావితం అవుతారా లేదా జగన్ వైపే నిలబడతారా అనేది తేలాల్సి ఉంది.

## మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా టిటిడి స్థానికాలయాల మూత

-మొదటిపేజీ తరువాయి

శ్రీ వేదనారాయణ స్వామి, బుగ్గలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, సత్రవాడలోని శ్రీ కరివరదరాజస్వామి ఆలయం, నగరిలోని శ్రీ కరియమాణిక్యస్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసి, రాత్రి 7:30 గంటలకు తెరుస్తారు. ఆలయ శుద్ధి, పుణ్యహావచనం తదితర సేవల అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం, వాయల్పాడులోని శ్రీ పట్టాభిరామస్వామి ఆలయం, కోసువారిపల్లిలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసే రాత్రి 7:30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.

**FORM IV**
**(Rule 8)**

**UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER PRAJA JYOTHI**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | D.NO. 6-121, 1ST FLOOR, SPHURTHY BUILDING, GOSALA VILLAGE, URDU SCHOOL STREET, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 521151. |
| 2. RNI NO. | : | APTEL/26/A0119 |
| 3. Periodicity of its publication | : | DAILY |
| 4. Printer's Name | : | VADDI SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 5. Publisher's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 6. Editor's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 7. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | : | SREE SESHASAI ENTERPRISES 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH, 521151, KRISHNA, ANDHRA PRADESH - 521151<br>(1) V SRINIVAS REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S.<br>(2) V MANJULA REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |

I, V SRINIVAS REDDY, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
**V. SRINIVAS REDDY**
**Publisher**

Date: 28.02.2026

## దుర్గమ్మకు కుంభాభిషేకం

**విజయవాడ :** కనకదుర్గమ్మ భక్తులకు ముఖ్య గమనిక. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మార్చి 6వ తేదీ నుంచి 8 వరకూ మూడు రోజుల పాటు కనకదుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం మహోత్సవం జరగనుంది. ఇందుకోసం దుర్గ గుడి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహాకుంభాభిషేకం 12 ఏళ్లకు ఒకసారి వస్తుందని.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అధికారులు కోరుతున్నారు. మరోవైపు కుంభాభిషేకంలో ముఖ్యమైన ఘట్టం మార్చి 8వ తేదీ ఉదయం నిర్వహించనున్నారు.విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం జరగనుంది. ఇంద్రకీలాద్రిపై జరగనున్న మహా కుంభాభిషేకం మహోత్సవం -2026కు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకూ మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేకం మహోత్సవం జరగనుంది. ఆగమ శాస్త్రాల ప్రకారం 12 ఏళ్లకు ఒకసారి ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ పవిత్ర ఆచారం ఆలయ దైవిక శక్తిని పునరుజ్జీవింపజేస్తుందని అర్చకులు, పండితులు చెప్తున్నారు.కనకదుర్గమ్మ ఆలయంపై ఉన్న కలశం మహా విష్ణువు, శివుడు, బ్రహ్మలతో పాటుగా జగన్మాతకు ప్రతీకగా చెప్తుంటారు. మహాకుంభాభిషేకంలో భాగంగా.. పవిత్ర నదులు, సముద్రాల నుంచి సేకరించిన పవిత్ర జలాలను.. యాగశాలలో కలశాలలోకి ఆవాహన చేస్తారు, వీటితో పాటు మంత్రోచ్ఛారణలు, హోమాలు, ఆగమ ప్రక్రియలు శాస్త్రోక్తంగా చేపడతారు. ఈ ఆచారం భక్తులకు, సమాజానికి మంచిని, ఆధ్యాత్మిక శ్రేయస్సును కలగజేస్తుందని విశ్వాసం. మహాకుంభాభిషేకంలో భాగంగా మార్చి 6వ తేదీ గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మార్చి 1 ప్రజాజ్యోతి :** ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పరిధిలోని ప్రసిద్ధి చెందిన మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ని ఆదివారం ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. దేవస్థాన ప్రధాన అర్చకులతో, వేద పండితుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ లక్ష్మీనరసింహ స్వామి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని, ఆరోగ్యవంతులుగా ఉంటారని, శత్రుశేషం తొలగిపోయి మిత్రుత్వానికి లక్ష్మీ నరసింహస్వామి దోహదపడతారని భక్తులకు అపారమైన నమ్మకమని పేర్కొన్నారు. దేవస్థాన ప్రధాన అర్చకులు బైరెడ్డి దారపనేనీ లకు స్వామివారి పట్టు వస్త్రం బహుకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు.




**శిరివెళ్ళ మార్చి 01 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. MRPS-MSP వ్యవస్థాపకుడు అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అ ఆదేశాల మేరకు ఎమ్మెస్పీ జాతీయ అధ్యక్షులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి మున్నంగి నాగరాజు సూచన మేరకు నంద్యాల జిల్లా సిరివెళ్ల మండల అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ కే. లక్ష్మీనరసింహుడు మాదిగ మరియు ఎమ్మెస్పీ అధ్యక్షులు జి. జైపాల్ మాదిగ ఆధ్వర్యంలో 1994 సంవత్సరం నుండి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా సిరివెళ్ల, రుద్రవరం మండలం ఇన్చార్జిలు మేకల దస్తగిరి మాదిగ పి.హుసేని మాదిగ భాస్కర్ మాదిగ ఇనుకుల సుబ్బరాయుడు మాదిగ, పుల్లయ్య మాదిగ సర్వయ్య మాదిగ, డి. శేఖర్ మాదిగ, బాలస్వామి మాదిగ, హరి నర్సిముడు మాదిగ, ఇంకా నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించడం జరిగింది. తధాంతరం కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ వర్గీకరణలో అసువులు బాసిన అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

# అనంతపురం జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు రౌడీషీటర్లు, చెడు నడత కల్గిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సి.ఐ లు, ఎస్సైలు విస్తృతంగా కౌన్సిలింగ్ చేపట్టారు. సత్ప్రవర్తనతో నడుచుకోవాలని తెలియజేశారు.

**పోలీసు అధికారుల సూచనలు:** నేరాలకు దూరంగా ఉండాలి, సత్ప్రవర్తనతో జీవించాలి. అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు. గంజాయి, మత్తుపదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటాం. చెడు వ్యసనాలను మాని, మంచి నడవడికను అలవర్చుకోవాలి. రౌడీషీటర్లపై, క్రైమ్ సస్పెక్ట్‌లపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుంది. ఎటువంటి గొడవలు, నేరాలలో పాల్గొన్నా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.



# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం





**ఆళ్లగడ్డ మార్చి 01 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కరస్పాండెంట్ సోమశేఖర్ మరియు ప్రిన్సిపాల్ బి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులను ఉద్దేశించి సందేశానిస్తూ విద్యార్థులు ఏదైనా సాధించాలన్న భవిష్యత్తులో ఆశించిన ఫలితం రావాలన్నా ఒక లక్ష్యం స్ఫూర్తిగా ఎదగాలన్నారు. భవిష్యత్తులో గొప్ప మేధావులుగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తమ జ్ఞాన సంపదను విదేశాలలో కాకుండా మనదేశంలోని దేశం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందమైన ఏ దేవి, శుభ, జమాల్, లక్ష్మి రెడ్డి, బషీర్, నాగేంద్ర, సిద్దు పాల్గొన్నారు.

# 2002-2003 విజయ పాఠశాల పూర్వ విద్యార్థుల ఉదారత లైబ్రరీకి రూ. 16 వేల విలువైన ప్రింటర్ అందజేత.



**పోరుమామిళ్ల అర్బన్ మార్చి01 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణం లో 1/3/2026 ఉదయం 11 గంటలకు పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో పోరుమామిళ్లలో విజయ ఉన్నత పాఠశాలలో 2002-03 లో చదివిన పూర్వ విద్యార్థులు పోరుమామిళ్లలోని గ్రంథాలయానికి 16 వేల రూపాయల విలువచేసే ప్రింటర్ ను ఆదివారం లైబ్రేరియన్ పఠాన్ ఆఫ్రిది చేతుల మీదుగా గ్రంథాలయానికి అందచేశారు. ఈ సందర్భంగా విజయ ఉన్నత స్కూల్ పూర్వ విద్యార్థులు సీతా హరిప్రసాద్, వెంకటసుబ్బయ్య బాలకృష్ణ వారు సంయుక్తంగా మాట్లాడుతూ... 2002 2003 లో పోరుమామిళ్లలోని విజయ ఉన్నత పాఠశాలలో చదువుకోన్న మేము గ్రంథాలయంలో మా చదువు కోసం విజ్ఞానం కోసం అభివృద్ధి కోసం చదువుకోవడం జరుగుతున్న సమయంలో మాకు ఒక మంచి ఆలోచన వచ్చిందని ఆ ఆలోచననే గ్రంథాలయానికి ఒక ప్రింటర్ ను మేము ఏర్పాటు చేయాలని అనుకోవడం జరిగిందన్నారు ఈరోజు గ్రంథాలయంలోకి 16 వేల రూపాయలు కలిగినటువంటి ప్రింటర్ ను మేమందరము కలిసి గ్రంథాలయం కోసం ఇవ్వడం జరిగింది. ఈ విధంగా గ్రంథాలయాన్ని పూర్వ విద్యార్థులే కాకుండా మేధావులు ఉద్యోగులు టీచర్లు రాజకీయ నాయకులు అందరు కూడా పోరుమామిళ్ల గ్రంధాలానికి అభివృద్ధి బాటలు నడిపించాలని వారి సందర్భంగా కొనియాడారు. గతంలో ఈ లైబ్రరీ పాఠకులుగా ఉండి ప్రస్తుతం సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, టీచర్లుగా, వ్యాపారస్తులుగా స్థిరపడ్డారు. వీరందరూ తమ జీవితంలో పేదరికం అంటే ఏమిటో చవిచూసిన వారే. అందుకే తమలాగే గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా తమ వంతుగా ఎంతో కొంత సాయం చేయాలని సంకల్పించి స్నేహితులందరూ కలిసి లైబ్రరీకి ప్రింటర్ ను బహుకరించామన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసిం వల్లి, సిపిఎం నాయకులు యన్ .భైరవ ప్రసాద్ మాట్లాడుతూ... టెట్, డీఎస్సీ, ఎస్సై లాంటి వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు లైబ్రరీలోని పుస్తకాలతో పాటు ప్రింటర్ సేవలను కూడా వినియోగించుకుని తమ ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలన్నారు. విజయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులుప్రింటర్ వితరణ చేసి లైబ్రరీకి తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు వారు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ గ్రంథాలయ సేవల ద్వారా ఈరోజు తామందరం ఈ స్థితిలో ఉన్నామని, అలాగే సామాజిక మాధ్యమాల మోజులో పడి కాలాన్ని వృధా చేయకుండా గ్రంథాలయానికి వచ్చి ఇక్కడి సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ పాఠకులు పవన్ కుమార్, ఖదీర్ బాష, పెసల సుబ్బారావు అబ్దుల్ హుస్సేన్, సంజీవరెడ్డి ప్రకాష్ అలీభాష తదితరులు పాల్గొన్నారు.

**అభినందనలతో..**

జన విజ్ఞాన వేదిక కడప జిల్లా కార్యదర్శి ఖాసిం వలి

రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ (టీచర్)

సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్.

# జీవిత సూక్తులు

**మార్చి 01 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్ :**

1) సమయం విలువ గడిచిన సమయం ఎప్పటికీ తిరిగి రాదు కాబట్టి ప్రతి క్షణాన్ని సార్థకంగా ఉపయోగించుకోవాలి. ఈరోజు వృథా చేసిన సమయం రేపటి పశ్చాత్తాపానికి కారణమవుతుంది. సమయపాలన ఉన్నవారే విజయాన్ని అందుకుంటారు. సమయాన్ని గౌరవించడం అంటే జీవితాన్ని గౌరవించడం.

2) కష్టపడితే ఫలితం కష్టపడి పనిచేసిన చెమట ఒక్కరోజు విజయంగా మారుతుంది. అదృష్టం కంటే శ్రమే మనల్ని పైకి తీసుకెళ్తుంది. అవరోధాలు వచ్చినా ప్రయత్నం ఆపకూడదు. నిరంతర శ్రమే స్థిరమైన ఫలితాలను ఇస్తుంది.

3) సానుకూల ఆలోచన మన ఆలోచనలు మన భవిష్యత్తును నిర్మిస్తాయి. సానుకూల దృక్పథం కష్టాలను అవకాశాలుగా మార్చుతుంది. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఆశను కోల్పోకూడదు. మనసు బలంగా ఉంటే మార్గం తానే కనిపిస్తుంది.

4) ఆత్మవిశ్వాసం మనపై మనకు నమ్మకం ఉంటే ప్రపంచం కూడా మనపై నమ్మకం ఉంచుతుంది. అనుమానాలు విజయానికి అతిపెద్ద అడ్డంకులు. ప్రతి ఓటమి మనకు ఒక పాఠం నేర్పుతుంది. ఆత్మవిశ్వాసం ఉన్నవాడు ఎప్పుడూ నిలబడతాడు.

5) సహనం మహాగుణం ఓర్పు ఉన్నవాడు ఎప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోడు. సమస్యలపై ఆలోచించి స్పందిస్తాడు. సహనం మనసుకు శాంతిని ఇస్తుంది. ఓర్పే విజయానికి బలమైన పునాది.

6) సత్యం శాశ్వతం సత్యం కొంతకాలం బాధను కలిగించవచ్చు కానీ చివరికి గెలుస్తుంది. అబద్ధం తాత్కాలిక లాభం మాత్రమే ఇస్తుంది. సత్యవంతుల పట్ల సమాజం గౌరవం పెరుగుతుంది. సత్యం మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది.

7) క్షమాగుణం క్షమించగలిగినవాడే నిజంగా బలవంతుడు. ద్వేషం మనసును భారంగా చేస్తుంది. క్షమించడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుంది. శాంతియుత జీవితం కోసం క్షమ గుణం అవసరం.

8) విద్య విలువ విద్య మనిషికి నిజమైన సంపద. డబ్బు పోతే తిరిగి సంపాదించవచ్చు కానీ జ్ఞానం ఎప్పటికీ నిలుస్తుంది. విద్య మనకు సరైన నిర్ణయాలు తీసుకునే శక్తి ఇస్తుంది. జ్ఞానం ఉన్నవారే సమాజాన్ని మారుస్తారు.

9) వినయం గొప్పతనం వినయం ఉన్నవాడు అందరి హృదయాలను గెలుచుకుంటాడు. అహంకారం మనల్ని ఒంటరిగా చేస్తుంది. సాధించిన విజయాలను గర్వంగా కాకుండా కృతజ్ఞతతో స్వీకరించాలి. వినయమే నిజమైన మహత్తు.

10) ఆరోగ్యం అమూల్యం ఆరోగ్యం లేకపోతే సంపద వ్యర్థం అవుతుంది. సరైన ఆహారం మరియు వ్యాయామం అవసరం. మన శరీరాన్ని గౌరవించాలి. ఆరోగ్యమే జీవితానికి బలం.

11) కృతజ్ఞత భావం మనకు సహాయం చేసిన వారిని ఎప్పటికీ మరవకూడదు. కృతజ్ఞత మనసును సంతోషంగా ఉంచుతుంది. చిన్న సహాయం కూడా గొప్పదిగా భావించాలి. ధన్యవాదం చెప్పడం ఒక మంచి అలవాటు.

12) నియమశిక్షణ క్రమశిక్షణ ఉన్నవారే లక్ష్యాలను చేరుకుంటారు. ప్రతి రోజు చిన్న ప్రయత్నం పెద్ద ఫలితాలను ఇస్తుంది. అలసత్వం విజయానికి శత్రువు. నియమపాలన జీవితం సవ్యంగా నడిపిస్తుంది.


13) ధైర్యం భయాన్ని జయించినవాడే నిజమైన విజేత. సంక్షోభం వచ్చినప్పుడు వెనక్కి తగ్గకూడదు. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలి. ధైర్యమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.

14) సేవాభావం ఇతరులకు సహాయం చేయడం మనిషితనానికి గుర్తు. సేవ ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుంది. స్వార్థం తగ్గితే శాంతి పెరుగుతుంది. సేవే నిజమైన ఆనందానికి మార్గం.

15) లక్ష్య సాధన లక్ష్యం ఉన్నవారే దారిని కనుగొంటారు. ప్రతి రోజు చేసిన చిన్న అడుగులు విజయాన్ని దగ్గర చేస్తాయి. అపజయాలను భయపడకుండా ముందుకు సాగాలి. దృఢ సంకల్పమే లక్ష్య సాధనకు కీలకం.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పీజీఆర్ఎస్‌కు తీసుకురావద్దు -- హెల్మెట్ తప్పనిసరి

## -- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్,



**బాపట్ల మార్చి 01 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి నడవలేని వారు, మంచాలకు పరిమితమైన వారు లేదా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. వారి తరఫున కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధులు అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. వివిధ మండలాల నుంచి ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

# భద్రతా ప్రమాణాలపై టపాసుల విక్రయ కేంద్రాల పరిశీలన



**బాపట్ల మార్చి 01 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల--కర్లపాలెం రహదారిలో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ కేంద్రాన్ని అధికారుల బృందం ఆకస్మికంగా పరిశీలించింది. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచిస్తూ సంబంధిత రికార్డులను సవివరంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా, ఇన్చార్జి డీఎస్పీ జగదీష్ నాయక్, కర్లపాలెం తహసిల్దార్ శ్రీదేవి, కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర పాల్గొన్నారు. షాపు నిర్వహణకు సంబంధించిన లైసెన్స్ పత్రాలు, స్టాక్ రిజిస్టర్, విక్రయాల వివరాలు పరిశీలించారు. టపాసుల నిల్వ విధానం, అగ్నిమాపక సదుపాయాలు, అత్యవసర మార్గాలు వంటి భద్రతా ఏర్పాట్లపై ఆరా తీశారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా అన్ని టపాసుల విక్రయ కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# కూటమి ప్రభుత్వం మెడలు వంచుదాం కడపలో రాయలసీమ లిఫ్ట్ పై కార్యాచరణ సమావేశం

-- నీటి కోసం పోరాడకుంటే భవిష్యత్ తరాలకు నష్టం
-- గ్రేటర్ రాయలసీమ వాసులుగా ముందుకు కదులుదాం
-- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచుతున్నా పట్టించుకోని సీఎం చంద్రబాబు
-- రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పనులు తక్షణం ప్రారంభించాలి
-- హంద్రీనీవా సామర్థ్యాన్ని 11500 క్యూసెక్కులకు పెంచాలి
-- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్






**మార్చి 1: (ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి) :** రాయలసీమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వం మెడలు వంచేలా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు రాయలసీమ ఎత్తిపోతల పథకం ఓ వరమని అన్నారు. నీటి కోసం ఇప్పుడు పోరాడకపోతే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న డిమాండ్‌తో ఆదివారం కడపలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు, వైసీపీ సమన్వయకర్తలు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను ప్రజా ఉద్యమంగా మార్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ, ఉద్యమ రూపకల్పనపై చర్చించారు. కృష్ణా జలాల పరివాహక ప్రాంతానికి చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని కలిసికట్టుగా తిప్పికొడదామని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం దశాబ్దాలుగా సాగు, తాగునీటి కష్టాలు ఎదుర్కొంటోందన్నారు. ఇక్కడ వలసలు, రైతుల ఆత్మహత్యలు ఆపడం కోసం ఎంతో మంది పోరాటాలు చేశారని గుర్తు చేశారు. దాని ఫలితంగానే నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్ఆర్‌బీసీ, తెలుగు గంగ, హెచ్ఎన్ఎస్ఎస్, జీఎన్ఎస్ఎస్ వంటి ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాలు అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచి 129 టీఎంసీల సామర్థ్యాన్ని ఏకంగా 229 టీఎంసీలకు పెంచుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 8 టీఎంసీలు తీసుకెళ్తోందన్నారు. ఇలాంటి తరుణంలో పోరాడాల్సిన ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాల కన్నా వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలే ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఇలాంటి తరుణంలో ప్రజలే పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి పీసీపీ అధ్యక్షుడిగా ఉంటూనే పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడితే చంద్రబాబు సీఎం అయ్యాక ఈ పథకానికి సమాధి కడుతున్నారని మండిపడ్డారు. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీలు చొప్పున తీసుకెళ్లేలా రాయలసీమ లిఫ్ట్‌ను రూపొందించినట్లు తెలిపారు. 2024 వరకు రాయలసీమ లిఫ్ట్ పనులు కొనసాగాయని, చంద్రబాబు సీఎం అయ్యాక పనులు ముందుకు సాగలేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి చేయడంతో ఎన్జీటీ అనుమతి వచ్చిన తర్వాత పనులు చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు శాసనమండలిలో ఇటీవల ప్రకటన చేశారన్నారు. ఎన్జీటీ అనుమతితోనే కర్ణాటకలో ఆల్మట్టి, తెలంగాణలో ప్రాజెక్టులు కట్టడం లేదని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. 2022లో ఎన్జీటీ అభ్యంతరాలు చెప్పినా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పనులు ఆపలేదన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు పునఃప్రారంభించి ఎన్జీటీ అనుమతులు తీసుకురావాలన్నారు. హంద్రీనీవా సామర్థ్యం 11,500 క్యూసెక్కులకు పెంచాలిహంద్రీనీవా సుజల స్రవంతి పథకం కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు జిల్లాలకు కీలకమని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. హంద్రీనీవా సామర్థ్యాన్ని 11500 క్యూసెక్కులకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 3850 క్యూసెక్కుల సామర్థ్యం మాత్రమే ఉండడంతో ఒక టీఎంసీ డ్రా చేయడానికి నాలుగు రోజులు పడుతోందని చెప్పారు. శ్రీశైలానికి వరద నీరు 40 రోజులు మాత్రమే వస్తున్న నేపథ్యంలో ఆ 40 రోజుల్లో 40 టీఎంసీలు తీసుకెళ్లాలంటే హంద్రీనీవా సామర్థ్యం 11500 క్యూసెక్కులకు పెంచాలన్నారు. అప్పుడే రాయలసీమకు ప్రయోజనం కలుగుతుందని తెలియజేశారు. గ్రేటర్ రాయలసీమకు సాగు, తాగునీటి కోసం పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందని, గ్రామగ్రామాన ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

దీక్ష చేస్తున్న రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 1 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు ఎదురుగా గుంతకల్ నియోజకవర్గంలో 12 చెరువులకు నీరు అందిం చాలని రైతులు చేపట్టిన దీక్షకు మద్దతుగా దీక్ష ప్రాంగణానికి ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి వెళ్లి దీక్ష చేపట్టిన రైతులకు మద్దతు తెలిపి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైతే మన గుంతకల్లు మండలంలో ఉన్న 12 చెరువులకు నీరు అందిం చాలని రైతులు చేపట్టినటు వంటి దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేకంగా మన గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి 12 చెరువులకు నీరు అందించాలని ప్రత్యేకంగా అసెంబ్లీలో నా గళం విప్పి కచ్చితంగా మన గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్న 12 చెరువులకు నీరు తెప్పించే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సభ ముఖంగా రైతులు అందరకు తెలియజేస్తున్నాను, అనంతరం దీక్ష చేస్తున్న రైతులకు ఎమ్మెల్యే నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల రైతులు గుంతకల్లు పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

## వెట్లపాలెం బాణాసంచా విస్ఫోటనం... తీవ్ర దిగ్భ్రాంతికరం

-- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి

మరణించిన కూలీలకు ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని డిమాండ్



**హోళగుంద,మార్చి 01, ప్రజా జ్యోతి న్యూస్** –కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో సూర్య శ్రీ ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో సంభవించిన విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరమని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు గిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణ సంచా తయారీ కేంద్రంలో భారీ శబ్దంతో పేలడంతో 23మంది కూలీలు అక్కడికక్కడే సజీవ దహనం కావడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని, అదేవిధంగా గాయపడిన కూలీలు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చనిపోయిన కార్మిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి డిమాండ్ చేశారు.

## నూతన సాగుతోనే వ్యవసాయ అభివృద్ధి



**బాపట్ల మార్చి 01 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :**పంటల సాగు విధానంలో గత కొన్నేళ్లుగా అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, వ్యవసాయ పరిశోధకుల కృషితో సాంకేతికంగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతోందని ఇరిగేటెడ్ క్రాపింగ్ సిస్టమ్ స్పెషలిస్ట్ పి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైతులు ఈ మార్పులను సమయానుకూలంగా గ్రహించి, నూతన సాగు పద్ధతులను అవలంబిస్తేనే వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.ఆచార్య ఎన్జి రంగ అగ్రికల్చరల్ యూనివర్సిటీ పరిధిలోని అగ్రికల్చరల్ కాలేజీ , బపట్ల లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు, నీటి కొరత, మట్టి సార నష్టాలు వంటి సవాళ్లను అధిగమించేందుకు శాస్త్రీయ విధానాలే పరిష్కారమని స్పష్టం చేశారు. సూక్ష్మపోషకాలు, సమగ్ర పంట నిర్వహణ, నీటి వినియోగంలో మితవ్యత, ఆధునిక యంత్రాంగం వినియోగం వంటి అంశాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకుంటే దిగుబడులు పెరగడమే కాకుండా, వ్యయభారం కూడా తగ్గుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన మెరుగైన విత్తనాలు, పంట మార్పిడి విధానం, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ వంటి విధానాలను రైతులు అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో వ్యవసాయ రంగంలో పరిశోధనలు చేపట్టి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు. అనంతరం డా. కె. శ్రీనివాసులు, డా. ఎన్. రత్నకుమారి, డా. శ్రీలత, డా. సుధా జాకబ్, డా. లత తదితర అధ్యాపకులు సైన్స్ దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శాస్త్రీయ ప్రదర్శనలు, పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించబడగా, విజేతలకు బహుమతులు అందజేశారు.వ్యవసాయ రంగం బలోపేతానికి శాస్త్రీయ ఆలోచన, సాంకేతిక పరిజ్ఞానం, రైతుల చైతన్యం సమన్వయమైతేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమని సభలో వక్తలు అభిప్రాయపడ్డారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన పైడిపర్తి గ్రామ వై.సీ.పీ పార్టీ నాయకులు.కార్యకర్తలు.

చిరునవ్వులతో ఆహ్వానం పలికిన పార్టీ ఇంచార్జ్ దోన్ను దొర. పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.



**అనంతగిరి మండలం. మార్చి1.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన దొర. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావుల నాయకత్వం ప్రారంభం నుండి తెలుగుదేశం పార్టీలో చేరికలు మొదలయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గరుగుబిల్లి గ్రామపంచాయతీ పరిధి పైడిపర్తి గ్రామాన్ని అరకు ఇన్చార్జ్. శివేరి దోన్ను దొర. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు ఆదివారం నాడుసందర్శించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ఏ సమస్యలు ఉన్న నేరుగా కలిసి మాట్లాడవచ్చునని సమస్య పరిష్కారాన్ని కృషి చేయడంచేయడం జరుగుతుంది దొర హామీ ఇచ్చారు. నాయకుల ఆశయాలు.ఆప్యాయత పాలన. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు తదితర కార్యక్రమాలకు ఆకర్షితులైనపైడిపర్తి గ్రామానికి చెందిన వై.సీ.పీ పార్టీ నాయకులు కార్యకర్తలు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు సహకారం తో ఇన్చార్జి దొర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరగా దొర చిరునవ్వుతో ఆహ్వానించి పసుపు కండువలు మెడలో వేశారు. దొర మాట్లాడుతూ క్రమశిక్షణతో పని చేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని. ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. క్లస్టర్ ఇంచార్జి బిడ్డ మహేష్. ఇంటి సూర్యనారాయణ. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హోళగుంద,మార్చి 01, ప్రజా జ్యోతి న్యూస్** –మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు గిరి స్వామి,మనోహర్ స్వామిలు మాళ మల్లేశ్వర స్వామివారికి అభిషేకం,బిల్వ అర్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## రాయలసీమ లిఫ్ట్ భవిష్యత్ కార్యాచరణ



**బనగానపల్లె ప్రజా జ్యోతి మార్చి1( యస్.భాస్కర్ ప్రతినిది ) :** అదివారం యస్ ఆర్ కడప జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు గౌ. శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన రాయలసీమ లిఫ్ట్ పూర్తి కోసం – భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి స్టేట్ కోఆర్డినేటర్ గౌ. శ్రీ సజ్జల రామక్రిష్ణారెడ్డి గారు, వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ గౌ. శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌ. శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి గారు మరియు గ్రేటర్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు, జజుజ మెంబర్లు, ూజుజ మెంబర్లు, వైఎస్ఆర్సిపి మీూా లు, మాజీ మీూా లు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు, పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో వై సి పీ నాయకులు అభిమానులు పెద్దఎత్తున పాల్గోన్నారు

## హరి డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 1 (ప్రజా జ్యోతి):** పట్టణ వాసి అశ్వర్థ నారాయణ ప్రత్యేక ఆహ్వానం మేరకు డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు హరి డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వర్థ నారాయణ ఇంకా మంచి స్థాయికి ఎదిగి ఇంకా ఇలాంటి బ్రాంచ్ లు ఎన్నో ప్రారంభించాలని అశ్వర్థ నారాయణ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక.



**ప్రజా జ్యోతి ఫిబ్రవరి = 1బనగానపల్లె ప్రతినిది (యస్ .భాస్కర్ ) :** బనగాన పట్టణంలోని కొండపేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా డిఎస్సి- 2025 విజేతలకు సన్మానం జరిగింది. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశానికి బీసీ ఇంజిరా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని నాణ్యమైన బోధనతో విద్యార్థుల భవిష్యత్తును బంగారుమయం చేయాలని ఆమె సూచించారు.

## బాణాసంచాను అక్రమంగా తయారుచేసిన నిల్వచేసిన కఠిన చర్యలు ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, మార్చి 1, ప్రజాజ్యోతి న్యూస్ :**బాణాసంచా తయారీ కేంద్రాల వద్ద జరుగుచున్న సంఘటనల దృష్ట్యా ప్రజల యొక్క రక్షణలో భాగంగా తాళ్లపూడి మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా బాణాసంచాను తయా రుచేసిన , నిల్వలు చేసిన లేదా అమ్మినా కొనుగోలు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాళ పూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పండుగ సందర్భముగా కానీ మరియు ఇతర వ్యక్తిగత కార్యక్రమాలు సందర్భముగా గాని ఎవరైనా బాణాచంచా ఎక్కువ మొత్తంలో తెచ్చి కాల్చాలి అంటే తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్ తీసుకుని తగు జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలన్నారు ఆ విధముగా కాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఎక్కడపడితే అక్కడ ప్రమాద భరితముగా కాల్చినట్లు అయితే అటువంటి వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కాబట్టి పండుగలు, ఉత్సవాలు మరియు వ్యక్తిగత ఫంక్షన్లు లో తాత్కాలిక లైసెన్స్ పర్మిషన్ తీసుకుని బాణా సంచాను కాల్చాలన్నారు పర్మిషన్ తీసుకోని పక్షంలో వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో జిల్లాలో కంట్రోల్ రూములు ఏర్పాటు: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి, మార్చి 01) :** ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్, అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.– కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 8500292992.అనంతపురం ఆర్డీఓ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9493188818.కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8309598111.– గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9866646648.ఇరాన్ – ఇజ్రాయెల్, తదితర దేశాల్లో చిక్కుకున్న జిల్లాకు చెందిన వారి బంధువులు సమాచారం, సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించగలరు అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలుగు దేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం



**బుట్టాయగూడెం మార్చి 01(ప్రజాజ్యోతి):–** తెలుగుదేశం పార్టీ మండల కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్,యూనిట్ ,బూత్ ఇన్చార్జ్ లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతుందని పోలవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం 4 గంటలకు బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి నియోజకవర్గం టిడిపి క్యాంప్ కార్యాలయం నందు జరుగుతుందని బొరగం శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కమిటీలో ఉన్న నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

## రాయలసీమకు చంద్రబాబు చేస్తున్న మోసాన్ని తిప్పికొడతాం

### : మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి



**గుంతకల్లు మార్చి 1 (ప్రజా జ్యోతి):** ఆదివారం కడప జిల్లా కేంద్రంలో వైకాపా జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి కోసం చేపట్టిన భవిష్యత్ కార్యచరణ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి, మరియు వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ పద్దుల రామకృష్ణా రెడ్డి, వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, మరియు రాయలసీమ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని, రాయలసీమకు చంద్రబాబు చేస్తున్న మోతాలని తిప్పి కొట్టడానికి భవిష్యత్ కార్యకరణ పై చర్చించారు.

# ఇంకొల్లులో మెగా కార్డన్ అండ్ సెర్చ్ సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్



**బాపట్ల మార్చ్ 01 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా మెగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ సూచనలతో ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి. రమణయ్య ఆధ్వర్యంలో ఎస్.ఐలు జి. సురేష్ (ఇంకొల్లు), షేక్ ఖాదర్ బాషా (కారంచేడు), ఎస్. రమేష్ (చిన్నగంజాం), ఈగల్ బృందం సభ్యులు, సుమారు 45 మంది పోలీస్ సిబ్బంది కలిసి ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ కాలనీలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.సోదాల సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి సమగ్ర తనిఖీలు చేపట్టారు. అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించి చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఇటువంటి తనిఖీలు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి క్రయవిక్రయాలు, వినియోగం లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే డయల్ 112 కు లేదా సంబంధిత ఎస్‌హెచ్‌ఓకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## ప్రజా శ్రేయస్సే కూటమి ధ్యేయం

### – ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చే దిశగా చర్యలు
### – జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు
### – ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు





**రణస్థలం ,ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ( ఎన్.ఈ. ఆర్ ) , ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చొరవతో సర్పంచ్ భానోజీ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీటి కొళాయి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి చంద్రబాబు ఎల్లవేళలా ముందంజలో ఉంటారని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పరితపించే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఎటువంటి రాజకీయ కక్ష సాధింపులు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందించిన ఘనత కూటమి ప్రభుత్వం దేనని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికి ప్రతీ ఆడబిడ్డకు కష్టం లేకుండా మంచినీరు సరఫరా చేసేందుకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు . ఆ హామీల మేరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారని తెలిపారు.

## ఘనంగా ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి



**హొళగుంద, మార్చ్ 01, ప్రజా జ్యోతి న్యూస్:**మండల కేంద్రంలో ఆదివారం శ్రీ ఉరవకొండ స్వామి మఠంలో వీరశైవ లింగాయతుల ఆధ్వర్యంలో ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా జగద్గురు రేణుకాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి విశేష పూజలు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగంలో వీరశైవత్వాన్ని బోధించడానికి వచ్చిన ఐదుగురు ఆచార్యులలో రేణుకాచార్యులు ఒకరని తెలిపారు.మరియు వీరశైవ ధర్మాన్ని ప్రారంభించి బసవేశ్వరుడి కంటే మొదట వృత్తి గౌరవానికి అతి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చిన మహానుభావులని కొనియాడారు.ముఖ్యంగా సామాజిక సామరస్యం,సౌభ్రాతృత్వ ఆశయాలను ప్రజలకు ప్రభోదించారన్నారు.అదేవిధంగా సమస్త మానవాళికి జగద్గురువుల ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివ శంకర్ గౌడ, జాంటీ వీరేష్,బసవరాజ్ ,రేణుకారాధ్య స్వామి,గవీ సిద్ధప్ప,అజ్జప్ప,మంజునాథ్, సిద్ధ వీర,తిప్పేశ,నాగప్ప,రవి, అయ్యప్ప,వీరభద్రప్ప, రేష్,సిద్ధప్ప,శివ,వీరభద్ర గౌడ, మల్లి,వీరశైవ బంధు బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి దినపత్రికకు మరియు సాక్షి టీవీకి 17వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు




**మార్చి 1 ప్రజా జ్యోతిన్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం మరుట్ల రెండో కాలనీ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు సాక్షి దినపత్రికకు మరియు సాక్షి యాజమాన్యాలకు 17వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిజరిగింది.

## ప్రమాదానికి కారణమై కారుతో పరార్ అయిన వ్యక్తి

### ఎమ్మెల్యేను కలిసి సంఘటన వివరించిన బత్తులూరు టిడిపి కార్యకర్తలు



**శిరివెళ్ళ మార్చి 01 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల మండల పరిధిలోని వెంకటాపురం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధ్య 40 వ జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు జయంత్ అను యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. ప్రమాదానికి కారణమై పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడుదామని నమ్మించి కారు ఓనర్ కార్ తో సహా పరార్ కావడంతో ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి జరిగిన సంఘటన వివరించారు. ఒక్క నిమిషానికి సుమారు 250 వాహనాల రాకపోకలు కొనసాగుతూ నిత్యం రద్దీగా ఉండే రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవే పై నిర్లక్ష్యంగా సడన్ బ్రేక్ వేసి, సైడ్ ఇండికేటర్లు కూడా వేయకుండా వెనుక వస్తున్న టూ వీలర్ గాయపడడానికి కారు ఓనర్ కారణం అయ్యారని ఎమ్మెల్యే కు వివరించారు. ప్రస్తుతం గాయపడిన అవుకు జయంత్ కు ప్లాస్టిక్ సర్జరీ జరిగిందని, ముఖంపై దవడ భాగంలో నుండి నోటిలోకి గాజు వడకలు దూసుకువెలడంతో నాలుకకు గాయాలైనట్లు ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ఎమ్మెల్యే కు వివరించారు. ప్రమాదానికి కారణమైన కారును కారు ఓనర్ ను శిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు పిలిపించి గాయపడ్డ బాధితునికి న్యాయం జరిగేలా చూడాలని బాదిత కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు వివరించారు.

## భారత దేశ రక్షణలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సేవలు ప్రశంసనీయం.



**ముత్తుకూరు , మార్చి 1( ప్రజా జ్యోతి)** సముద్ర మార్గం ద్వారా భారత దేశ రక్షణలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సేవలు ప్రశంసనీయమని సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఐ సి జి ఎస్ కృష్ణపట్నం కార్యాలయానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి విచ్చేశారు. ఎమ్మెల్యే చొరవతో మంజూరైన 70 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న కార్యాలయం వరకు రోడ్డు మార్గాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ కార్యాలయంలో ఉన్నరాడార్ వ్యవస్థ మూలంగా రక్షణ చర్యలు బేష్ గా ఉంటాయిఅన్నారు. ఈ కార్యాలయం నియోజకవర్గంలో ఉండడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి , ఇండియన్ కోస్ట్ గార్డు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా 'చైతన్య' అవగాహన సదస్సు

**ఎటపాక సీఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజు ఆధ్వర్యంలో**

**మాదక ద్రవ్యాలు,సైబర్ నేరాలపై పోలీసుల విస్తృత మార్గదర్శనం**

**యువత భవిష్యత్తుకు భద్రతే బాట - – ప్రతిజ్ఞ చేసిన గ్రామస్తులు**

**రోడ్డు భద్రత, మహిళా రక్షణపై స్పష్టమైన దిశానిర్దేశం**



**ఎటపాక, మార్చి 01 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ఆదివారం సాయంత్రం మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా "చైతన్య అవగాహన సదస్సు"ను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు సబ్‌డివిజన్ అడిషనల్ ఎస్పీ బి. హేమంత్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మహిళా పోలీసులు, ఎంపీటీసీ కంటే రాజు, గ్రామ సర్పంచ్ గడ్డం భద్రమ్మ, తెదేపా మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పాల్గొన్నారు. సీఐ ఎం.కన్నపరాజు , ఎస్సై జి. అప్పలరాజు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వాడకం, వాటి వ్యాపారం రెండూ చట్టరీత్యా తీవ్రమైన నేరాలేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని వ్యాపిస్తున్న గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై పడే దుష్ప్రభావాలను వివరించారు. ఎన్డీపీఎస్ చట్టంలోని కఠిన నిబంధనలను తెలియజేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై కూడా ప్రత్యేక అవగాహన కల్పించారు.ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు ఇతరులతో పంచుకోవద్దని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ఆర్థిక నష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు.రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 'శక్తి' యాప్ వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా సహాయం పొందవచ్చో తెలియజేశారు. మహిళా విద్యార్థులు తప్పనిసరిగా యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరి చేత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.గ్రామస్తులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరుతూ పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# అంబేడ్కర్ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షలు ముగింపు.

**తిమ్మాపురం గురుకుల ప్రిన్సిపాల్ సౌజన్య ఆధ్వర్యంలో - పరీక్షలు నిర్వహణ.**

**పరీక్షలకు అబ్జర్వర్ గా విజయ్ భాస్కర్ రెడ్డి ఇంగ్లీష్ జేఎల్ కనేకల్.**

**ఎ.రాజేష్ అబ్జర్వర్ గా ఇంగ్లీష్ జె ఎల్ బి. పప్పూరు.**

**కంబదూరు పోలీసుల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో బందోబస్తు ఏర్పాట్లు.**



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ మార్చి: 01( ప్రజా జ్యోతి)** నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి అంబేద్కర్ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షలు ప్రారంభంతో కంబదూరు మండలంలోని తిమ్మాపురం గురుకుల పాఠశాల సెంటర్ నందు విద్యార్థులు మొత్తం 705 అప్లై చేసుకోగా వారిలో 678 మంది పరీక్షకు హాజర అవడం జరిగింది.వీరిలో 27 మంది పరీక్షలకు హాజరు కాలేకపోయారు.ఈ పరీక్షలకు 90 శాతం మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావడం జరిగింది.ఈ పరీక్షలు తిమ్మాపురం గురుకుల ప్రిన్సిపాల్ అయినటువంటి సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలకు విజయ్ భాస్కర్ రెడ్డి ఇంగ్లీష్ జేఎల్ కనేకల్, ఏ రాజేష్ ఇంగ్లీష్ జెయల్ బీ పప్పు ర్ అబ్జర్వర్ లుగా నిర్వహించడం జరిగింది. వీరు పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలను సక్రమంగా నిర్వహించడం జరిగింది. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎస్పి ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలు ఉండడంతో కంబదూరు మండలంలో ఉన్నటువంటి ఎస్సై లోకేష్, పోలీసు సిబ్బంది తో పరీక్ష కేంద్రాలు వద్ద గట్ట దిట్టమైన భద్రత కల్పించి పరీక్షలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పరీక్ష కేంద్రాలను సందర్శించి పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్షలు అయిపోయిన వెంటనే తమ తల్లిదండ్రుల వద్దకు పంపించడం జరిగింది. అందుకు పిల్లల యొక్క తల్లిదండ్రులు అక్కడ ఉపాధ్యాయులకు పోలీసు సిబ్బందులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం చంద్రబాబుపై కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి ఫైర్!

**-సీమ సాగు, తాగు నీటి కోసం ఏనాడు ఒక మాట మాట్లాడలేదు.**

**-రాయలసీమకు ఎద్దైనా చేశారంటే అది వైఎస్ఆర్, వైఎస్ జగన్ లు మాత్రమే.**



**మార్చి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** చంద్రబాబునాయుడు నాలుగు సార్లు సిఎం కావడమే రాయలసీమకు దౌర్భాగ్యమని కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు పి. రవీంద్రనాథరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కడప నగరంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనే లక్ష్యంగా గ్రేటర్ రాయలసీమ నేతలతో కలిసి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అధ్యక్షత వహిస్తూ మాట్లాడిన రవీంద్రనాథరెడ్డి, చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు రాయలసీమ జన్మనిచ్చిందే కానీ అయనకు రాయలసీమ పట్ల ఏనాడు ప్రేమలేదన్నారు. చంద్రబాబుకు రాయలసీమ పట్ల సొంత ప్రాంతమనే అభిమానం కూడా లేదని, పుట్టిన ప్రాంతం రుణం తీర్చుకోవాలని, మంచి చెయ్యాలనే ఉద్దేశం అపలే లేకపోవడం వల్లే రాయలసీమకు చంద్రబాబు మంచి చెయ్యలేదన్నారు. గతంలో రాయలసీమ సాగు, తాగు నీటి సాధన కోసం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ హోంమంత్రి మైసూరారెడ్డి, ఇతర నేతలు పాదయాత్రలు, ఉద్యమాలు చేస్తే చంద్రబాబు మాత్రం ఏనాడు పాల్గొనలేదన్నారు. ఉద్యమాల్లో పాల్గొనకపోయినా కనీసం ఒక మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. మొదటి నుంచి రాయలసీమ పట్ల చిన్నచూపు చూస్తూనే వస్తున్నారని, పచ్చి రాజకీయ అవకాశవాదిగా గెలుపొందుతూ వచ్చారే కానీ రాయలసీమకు మంచి చేసి గెలివలేదన్నారు. రాయలసీమ సాగు, తాగు నీటి కోసం ఎద్దైనా చేశారంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలు మాత్రమేనన్నారు. భవిష్యత్తు తరాలు బాగులంటే రాయలసీమ ఎత్తిపోతల పథకం తప్పక సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని, ఇందులో ప్రజలను, కలిసివచ్చే అన్ని రాజకీయ పార్టీలను భాగస్వాములుగా చేసుకుని ముందుకెళ్తామని చెప్పారు. చంద్రబాబు కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చెయ్యకపోతే ప్రజలు కూడా అయనను క్షమించరన్నారు.

# నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి.**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ.**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437.**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు.**

మార్చి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఈ నెల 02 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల2వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## రాయలసీమ ఎత్తిపోతుల పథకం భవిష్యత్ కార్యాచరణకు హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి న్యూస్ మార్చి 01 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ॥ శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, గ్రేటర్ రాయలసీమలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మరియు రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా చంద్రబాబు నాయుడు గారు నిర్లక్ష్య వైఖరితో గ్రేటర్ రాయలసీమకు చేస్తున్న అన్యాయం గురించి వైయస్ఆర్ కడప జిల్లాలో "మేడ కన్వెన్షన్" నందు "గ్రేటర్ రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్యత్ కార్యాచరణ" సమావేశానికి హాజరవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో నూతన సిసి రోడ్లును ప్రారంబించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ....



**చాగలమర్రి , మార్చి 1( ప్రజా జ్యోతి న్యూస్ ) ;** స్థానిక చాగలమర్రి మండలంలో గుంతపాలెం వీధి, భవాని నగర్, చెంచు కాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష,టీడీపీ మండల కన్వీనర్ లాయర్ నర్సింహా రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మౌలాలి, నాలుగో వార్డ్ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు, వెంకటయ్య, నంద్యాల జిల్లా బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , కొలిమి బ్రదర్స్, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు కామినేని రమేష్, రాజేష్, ఇండ్ల రమణ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, బరిక్ చామల్ భాష, ములే. రామ నర్సింహా రెడ్డి, శేఖర్ రెడ్డి మరియు ప్రభుత్వ అధికారులు,టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# బాణాసంచా నిల్వ కేంద్రాలపై జిల్లా పోలీసుల విస్తృత తనిఖీలు

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్.**




**మార్చి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన దురదృష్టకర సంఘటనను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా బాణాసంచా నిల్వ కేంద్రాలలో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తు తనిఖీలు చేపట్టింది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ స్వయంగా రంగంలోకి దిగి, జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పరిధిలో తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలోని డీఎస్పీల పర్యవేక్షణలో అన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఫైర్ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా లైసెన్స్ ఉన్న బాణాసంచా విక్రయాల గోడౌన్లు , దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు.

**తనిఖీల్లో ప్రధానంగా పరిశీలించిన అంశాలు:** ఎక్స్‌ప్లోజివ్ రూల్స్ మరియు పెట్రోలియం అండ్ ఎక్స్ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే నిల్వ లైసెన్స్‌లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. గోడౌన్ లలో అనుమతించిన పరిమితికి మించి బాణాసంచా ను నిల్వ చేయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఒక వేళ నిబంధనలను ఉల్లంఘించి నిల్వ చేస్తే వాటిని సీజ్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా స్పార్క్-ప్రూఫ్ సిస్టమ్స్ మరియు ఎర్తింగ్ సౌకర్యాలను తనిఖీ చేశారు. శిక్షణ పొందిన వ్యక్తులే పని చేస్తున్నారా? చైల్డ్ లేబర్ ఉన్నారా? సింథటిక్ దుస్తులు ధరించకుండా కాటన్ దుస్తులనే వాడుతున్నారా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్నిమాపక పరికరాల లభ్యత, ఎగ్జిట్ పాయింట్లు మరియు పొగత్రాగడంపై నిషేధం వంటి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు.

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ హెచ్చరిక:**"జిల్లాలో ఎక్కడైనా అనధికారికంగా బాణాసంచా తయారు చేసినా లేదా నిల్వ ఉంచినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఈ తనిఖీలు నిర్వహించడమైనది. ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా బాణాసంచాను నిల్వ ఉంచితే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ప్రజలకు సూచించారు.

## మహాచండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి.



**మార్చి ఒకటి డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలోని 3వ డివిజన్ సప్తగిరి నగర్, సెంట్రల్ జైలు సమీపంలో ఉన్న శ్రీ సర్వేశ్వర మహర్షి ఆశ్రమంలో లోక కళ్యాణార్థం మహాచండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సర్వేశ్వర మహర్షి ఆశ్రమ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం నుండి గోపూజ, గణపతి పూజ, నవగ్రహ శాంతి హోమం మరియు మహా పూర్ణాహుతి వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. లోక కల్యాణం కోసం నిర్వహించిన ఈ హోమంలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి, మాధవి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సింగపేటలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహణ









**కూనవరం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** నర్సింగపేటలోని జిపిఎస్ నర్సింగపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలు చేపట్టారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మడకం ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విజ్ఞాన శాస్త్రం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, సాంకేతిక అభివృద్ధి వల్ల సమాజంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రంపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ ప్రతిభను ప్రదర్శిస్తూ విద్యార్థులు చేసిన ప్రయోగాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గాడు అప్పలనాయుడు సంస్మరణ సభ

- ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- అప్పలనాయుడు సేవలను ,చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్న ప్రజాప్రతినిధులు
- తెలుగుదేశం పార్టీ ఒక మంచి సీనియర్ నాయకుడిని కోల్పోయింది
- పార్టీ బలోపేతానికి ఆయన కృషి విశేషం
- అప్పలనాయుడు కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది
- ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు
- నాగవంశం కుల అభివృద్ధికి అప్పలనాయుడు చేసిన కృషి ఎనలేనిది
- నాగవంశ సంక్షేమ సంఘం ఉన్నతికి ఎంతగానో పరితపించారు
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు

**తగరపువలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు , తెలుగుదేశం పార్టీ సీని యర్ నా యకులు గాడు అప్పలనాయుడు ఈ మధ్యకా లంలో స్వం గ్గస్తులైన నేపథ్యంలో భీమిలి నియోజకవర్గం తగరపువలస లో జె కన్వేషన్ నందు సంస్మరణ సభ కార్యక్రమాన్ని ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమం విశాఖ నాగవంశ సంక్షేమ సంఘం సభ్యులు , కుల పెద్దలు ఆధ్వర్యంలో జరి గింది. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణా రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అప్పలనాయుడు చిత్రపటా నికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక మంచి సీనియర్ నాయకుడిని కోల్పోయిం దన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఆయన అహర్నిశలు కృషి చేశార న్నారు. ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేసిన అతని హఠాన్మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో నాగవంశం కులం అభివృద్ధి కొరకు అప్పలనాయుడు చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా నిరంతరం సంఘం ఆశయ సాధన కోసం ,కులం యొక్క అభివృద్ధి కోసం పడిన తపన, ఆయన సంఘం ఉన్నతి కొరకు ఎంత లాగా పరితపించారు అనేది మనందరికీ తెలిసినదే అని పేర్కొన్నారు .ఈ సందర్భంగా నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణ నిమిత్తము అర్జీ లేఖను ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావుకు అందజేశారు. ఎమ్మెల్యే లేఖను స్వీకరించి వెనువెంటనే స్పందిస్తూ భీమిలి నియోజకవర్గంలో నాగవంశం కల్యాణ మండపానికి గాడు అప్పలనాయుడు పేరు నామకరణంగా చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాగవంశ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముగ్గు రామారావు మాట్లాడుతూ అప్పలనాయుడు ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నాగవంశం సామాజిక వర్గ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేసారని , భీమిలి లో నాగవంశ కళ్యాణ మండపం ఏర్పాటుకు కృషి చేస్తున్న చైర్మెన్ రమణారావు కు మనమందరం తోడ్పాటు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రావు తనయుడు , యువనేత ఘంటా రవితేజ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కనకల మురళీ , జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు , తాతయ్య మాస్టారు , టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు, బీజేపీ భీమిలి నియోజకవర్గ అధ్యక్షులు రామానాయుడు ,రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు మొకర ఆదిబాబు, కురాల సత్యప్రసాద్ , గాడు అప్పలనాయుడు సతీమణి చిన్ని కుమారి లక్ష్మీ , కుటుంబ సభ్యులు ,నాగవంశ కుల నాయకులు, పెద్దలు,కార్పోరేషన్ డైరెక్టర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## అభివృద్ధి పేరుతో నిర్లక్ష్యమా! లేక దళితులు అనే చిన్నచూపా!



- ఎన్ ఓబాయపల్లె ప్రజలు

**మార్చి ఒకటి డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గం, చాపాడు మండలం, ఎన్ ఓబాయపల్లె పంచాయతీకి చెందిన తిప్పిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీ మహిళలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని అధికారులపై, ప్రజాప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న రహదారిని పగలగొట్టి నెలలు గడిచినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై మహిళలు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోవడంపై వారు ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో మా ఇళ్ల ముందుకు వచ్చి ఓట్లు అడిగే మీరు, ఇప్పుడు మా కాలనీలోకి రావడానికి కూడా ఇబ్బంది పడుతున్నారా? మా ఓట్లు మాత్రమే అవసరమా? మా పిల్లలు బురదలో నడుచుకుంటూ స్కూల్‌కి వెళ్లడం మీకు కనిపించడంలేదా? వర్షం పడితే మేము బయటకు రావడానికి కూడా వీలు లేకుండా పోతున్న పరిస్థితి మీకు తెలియదా అదేవిధంగా దారికి పక్కన రైతులు పండించే పొలంలో నీరు కూడా రావటంతో ఇబ్బంది పడుతున్నాము అంటూ మహిళలు నిలదీశారు. రోడ్డు పగలగొట్టినప్పుడు పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పిన హామీలు ఎక్కడికి పోయాయి? మేము పేదవాళ్లమని మా సమస్యలకు విలువ లేదా? ఎస్సీ కాలనీ కాబట్టే మా బాధలను నిర్లక్ష్యం చేస్తున్నారా? అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రహదారి పూర్తిగా దెబ్బతిని చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహిళలు తెలిపారు. వర్షాకాలం సమీపిస్తుండగా పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకుని రహదారి మరమ్మతులు పూర్తి చేసి కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని మహిళలు గట్టిగా డిమాండ్ చేశారు.

# ఘనంగా ముగిసిన పెద్దమ్మ తల్లి దేవర

### భక్తులతో జనసంద్రమైన జమ్మలమడుగు గడ్డ
### లక్షల మంది భక్తుల అమ్మవారి దర్శనం
### దేవరలో పోలీస్ యంత్రాంగం అదరహో










**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి న్యూస్) :** జమ్మలమడుగు శ్రీ పెద్దమ్మ తల్లి దేవర 17 ఏళ్ల తర్వాత అంగరంగ వైభవంగా వారం రోజులపాటు ఘన ంగా జరిగింది. పెద్దమ్మ తల్లి దేవర ప్రారంభిం చినప్పటి నుంచి వేలాది మంది కలశాలతో అమ్మ వారికి మూడు రోజు లపాటు చల్ల ప్రసాదాల పంపిణీతో లక్షలాదిమంది బోనాలతో భక్తుల ప్రత్యేక పూజలతో అమ్మవారి దేవర్లో పాల్గొన్నారు. ఈ చల్ల ప్రసాదంతో జమ్మల మడుగు చుట్టుపక్కల ప్రజ లు అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఎల్లవేళలా కాపాడాలని భక్తులు కోరుకున్నారు. అంతేగాక ప్రముఖ రాజకీయ నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఆదినా రాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, వైకాపా ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి లు కూడా అమ్మవారి దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అంతే కాకుండా 17 ఏళ్ల తర్వాత జరుగుతున్న దేవరకు జమ్మలమడుగు పట్టణంలోని ప్రతి ఇంటి నందు తమ బంధువులు స్నేహితులు కుప్పలు తిప్పలుగా వచ్చి జమ్మలమడుగు పట్టణంలో ప్రజలు కిక్కిరిసి పోయారు. ఎక్కడ చూసినా అమ్మవారి దేవర సందడి కనిపిస్తోంది. ఈనెల 28వ తేదీ అర్ధరాత్రి శివ సాయి ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాన్స్ ప్రోగ్రాం పాటల కచేరి కోలాటం భక్తులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. రాత్రి రెండు గంటలకు పెద్దమ్మదేవరలో అమ్మవారి ముందు దున్నపోతు బలి ఇవ్వడం అనంతరం భక్తులు బోనాలు పెట్టుకుని అమ్మవారికి పొట్టేళ్లు కోళ్లు బలి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. 8 రోజులపాటు జరిగిన పెద్దమ్మతల్లి దేవరనో ఇలాంటి పొరపాట్లు భక్తులకు ఇబ్బందులు జరగకుండా కమిటీ నిర్వాహకులు పోలీసు యంత్రాంగం వందల మంది పోలీస్ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు నిర్వహించి,భక్తుల రాకపోకలను నియంత్రిస్తూ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల రాకపోకలతో జమ్మలమడుగు గడ్డ జనసంద్రమైంది. ఎటువంటి ఘర్షణలు జరగకుండా ఈనెల 22 నుంచి జరిగిన దేవర నిన్నటితో ప్రశాంతంగా ముగింపు పలికింది.

# ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో కంబదూరు నుంచి ఐపార్సపల్లి వరకు తారు రోడ్డు కు భూమి పూజ..

### భూమి పూజ కార్యక్రమానికి హాజరైన టిడిపి యువ నాయకుడు బిల్లే ప్రభాకర్..

**కంబదూరు మార్చి1 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో కంబదూరు మండల పరిధిలోని ఐపార్సపల్లి నుండి కంబదూరు వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర తారు రోడ్డు కి భూమి పూజ చేయడం జరిగింది. ఐపర్సపల్లి నుండి కంబదూరు మండల కేంద్రానికి వెళ్లే రహదారి గత కొన్ని సంవత్సరాలుగా కంకర తేలి, గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు ఎమ్మెల్యే సురేంద్రబాబును రోడ్డు అడగగా ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో ఆదివారం రోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని టిడిపి యువ నాయకుడు బిల్లే ప్రభాకర్, తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ధర్మేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు రమేష్ శప్ప, రెడ్డప్ప, బెల్లం వెంకటేష్, రామంజి, అశోక్, బిల్లే సోమశేఖర్, బోయ నరేంద్ర, మజ్జిగ వాసు, వెంకటేష్ నాయక్, బిల్లే శివ, గోవింద్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ గురుమూర్తి, బిల్లే ఆనంద్, శ్రీకాంత్, లింగమూర్తి, డీలర్ శివ, మా రెక్క, నారాయణ, నరసింహ, మహాలింగా, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇదిగో చీకటి వ్యాపారం సాగుతుంది







**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 1 :** ఇబ్రహీంపేటలో చీకటి వ్యాపారం సాగుతోంది.ఎటువంటి అడ్డంకులు లేకుండా సాఫీగా అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. అడిగేవారు లేరు.ఆపే వారు లేరు.పగలు రాత్రి అనే తేడా లేకుండా గిరిజన చట్టాలను తుంగలో తొక్కి సాగే ఈ ఇసుక రవాణా పై స్పందన కరువైంది. పత్రికల్లో ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చినా స్పందించే వారు లేరు.అన్నీ అనుమతులు ఉంటే దొంగలా రాత్రి పూట ఎందుకు పోవాలి.పగలే పోవచ్చుగా అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చీమ చిటుక్కుమంటే తెలిసే ఈ రోజుల్లో ఈ అక్రమ వ్యాపారం అధికారులకు తెలియకుండా ఉంటుందా అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.రాత్రి పగలు అనే తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సొసైటీ పేరుతో వే బ్రిడ్జి లేకుండా తూకంలో మోసం చేస్తూ,అధిక లోడ్ తో వేల టన్నుల ఇసుక అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.ఆంధ్రా అంతటా ఫ్రీ ఇసుక నడుస్తున్న క్రమంలో,ఈ ర్యాంపులు సక్రమ మార్గంలో చూపెట్టుతూ అక్రమాలు చేయటానికే అనేది తేట తెల్లం అయ్యింది.

**నిబంధనలు లేవా?....** నిబంధనల ప్రకారం ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు వరకు మాత్రమే తవ్వకాలు జరగాలి.కానీ ఇక్కడ ఆరు దాటిన తరువాత మాత్రమే తవ్వకాలు జరిగి అక్రమ రవాణా జరుగుతుంది.ఆన్లైన్ బుకింగ్ జరిగి,వే బిల్లులు ఇస్తూ,అక్కడ ఒక ప్రభుత్వ అధికారి సమక్షంలో ఇసుక లోడింగ్ జరగాలి.వెహిల్ బయలు దేరే సమయం అన్లోడ్ సమయం రసీదు లో తప్పనిసరిగా పొందుపర్చాలి.ఇవన్నీ జరగని పక్షంలో ఏపీ యండీసి కి డిపాజిట్ చేసినంత మాత్రాన సక్రమం కాదు.ముమ్మాటికీ అక్రమమే అవుతుంది.

# వైభవంగా ముగిసిన అమ్మవార్ల జాతర

### –జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దంపతులు

**బుట్టాయగూడెం మార్చి 01(ప్రజాజ్యోతి):–** మండలంలోని కామవరం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ దేవి, శ్రీశ్రీశ్రీ నాగ దుర్గమ్మ దేవి,శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి,శ్రీశ్రీ గద్దె రాజుల మహా జాతర మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకల్లో పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.?భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.?జాతర ముగింపు సందర్భంగా ఆలయానికి చేరుకున్న బాలరాజు దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికింది. అనంతరం వారు అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ అమ్మవార్ల కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.?కిక్కిరిసిన జాతర ప్రాంగణం?జాతర చివరి రోజు కావడంతో కామవరం గ్రామం భక్తజన సంద్రమైంది. బుట్టాయిగూడెం మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.గిరిజన సంప్రదాయ డప్పు వాయిద్యాలు, కోలాటాలు, వివిధ కళారూపాల ప్రదర్శనలతో జాతర ప్రాంగణం మార్మోగింది.?ఆలయ పీఠాధిపతి వర్షా పుల్లారావు, ఆలయ కమిటీ సభ్యులు కోర్సా రాంబాబు, మాజీ సర్పంచ్ కన్నప్పరాజు, మడివి ప్రసాద్ తదితరులు మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దంపతులను ఘనంగా సన్మానించి,అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని





**ఆళ్లగడ్డ మార్చి 01 ప్రజా జ్యోతి న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ వాస్తవ్యులు హుస్సేన్ భాష (లాచీ=) ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మజీద్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి(నాని ) ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది.

## జనసేన 'ఉద్యమి' సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం -- కార్యకర్తలకు భరోసా




**పోరుమామిళ్ళ అర్బన్ మార్చి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 'ఉద్యమి' పేరుతో ప్రారంభించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.'ఉద్యమి' సభ్యత్వం తీసుకున్న వారికి భద్రతా భరోసాగా ఆర్థిక సహాయం అందించనున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి:

సహజ మరణం సంభవిస్తే -- రూ.1,00,000,అనుకోని ప్రమాదంలో మరణిస్తే -- రూ.5,00,000

ప్రమాదంలో గాయపడితే -- రూ.50,000,పూర్తిగా వైకల్యం కలిగితే -- రూ.2,00,000.పార్టీ సభ్యత్వం తీసుకోవాలనుకునే వారు ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో,నామిని ఆధార్,సభ్యత్వ రుసుము రూ.400

శాశ్వత ఫోన్ నంబర్, ఇవన్నీ సమర్పించవలెను.ఈ సభ్యత్వ కార్యక్రమంపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత నాయకులను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.సంప్రదించండి:

పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య
ఫోన్: 7075438072
82470 26497,
91 94946 88475
91 95731 19468
91 80745 96356
82470 26497,
9741331526

## విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**కూనవరం ప్రజాజ్యోతి మార్చి 01 :**పోలవరం జిల్లా, కూనవరం మండలం టేకుల బోరు గ్రామంలోని విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ విక్కీ సింగ్ గారు, వైస్ ప్రిన్సిపాల్ మేడం రూబీ సింగ్ గారు సైన్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ గారి జీవిత విశేషాలు, ఆయన ఆవిష్కరించిన రామన్ ప్రభావం గురించి విద్యార్థులకు తెలియజేశారు. శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించారు.తదుపరి విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ సార్, వైస్ ప్రిన్సిపాల్ మేడం, డాక్టర్ విక్టోరియా సింగ్ గారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించి అభినందించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంచడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రేరణనిచ్చింది.

## సంపాదకీయం

# ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఎప్ స్టీన్ ఫైల్స్

జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారులు, రాజకీయ నాయకులు, దేశాల అధ్యక్షులు, కంపెనీల అధినేతలు వణికిపోతున్నారు. ఎప్‌స్టీన్ కేసు మళ్లీ ప్రపంచాన్ని కుదిపేస్తోంది. గతంలోనే అంతర్జాతీయంగా పెద్ద చర్చకు దారితీసిన ఈ వ్యవహారం.. ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వస్తున్న ఫైల్స్‌తో మరోసారి ప్రభావం చూపుతోంది. ప్రముఖ వ్యాపార, విద్యా, రాజకీయ రంగాలకు చెందిన వ్యక్తుల పేర్లు బయటకు రావడం, ఆ తర్వాత రాజీనామాల పరంపర మొదలవడం.. ఇది సాధారణ పరిణామం కాదు. ప్రపంచ స్థాయి సంస్థల విశ్వసనీయత, నైతిక ప్రమాణాలపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తే పరిణామంగా ఇది మారింది. ఈ సందర్భంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూ ఈ ఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే రాజీనామా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ ఆర్థిక విధానాలను ప్రభావితం చేసే ప్రముఖ వేదికకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి.. ఇలాంటి ఆరోపణల నడుమ తప్పుకోవడం సంస్థపై నేరుగా ప్రభావం చూపే అంశం. అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బ్రెండే పేరు ప్రస్తావించబడడం.. ఆయన ఎప్‌స్టీన్‌తో భేటీ అయినట్లు ఆధారాలు బయటపడడం ఈ పరిణామానికి కారణమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఆయన రాజీనామా చేయడం.. నైతిక బాధ్యతగా భావించవచ్చు. అయితే తన రాజీనామా లేఖలో ఈ అంశాన్ని నేరుగా ప్రస్తావించకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి రాజీనామా కథ కాదు. హార్వర్డ్ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ గ్రహీత రిచర్డ్ ఆక్సెల్, గోల్డ్‌మన్ శాక్స్ లీగల్ ఆఫీసర్ క్యాథీ రూమ్లెర్, హయత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్జ్కర్, డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ , నార్వే అంబాసిడర్ మోనా వంటి ప్రముఖులు కూడా ఈ వివాదంతో తమ పదవులను వదులుకోవడం.. ఈ వ్యవహారం ఎంత విస్తృతంగా ఉందో తెలియజేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారుల వరకు విస్తరించిన ఈ సంబంధాల నెట్‌వర్క్, అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకు కారణమవుతోంద ఈ పరిణామాల వల్ల ప్రధానంగా మూడు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మొదటిది ప్రపంచ ఎలైట్ వర్గాల మధ్య ఉన్న సంబంధాల స్వభావం. రెండవది నైతిక బాధ్యత అనే అంశం. మూడవది సంస్థల పారదర్శకతపై ఉన్న నమ్మకం. ఎవరైనా చట్టపరంగా తప్పు చేశారనే విషయం నిరూపించబడకపోయినా.. ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడానికి నాయకులు రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం.. నేటి ప్రపంచంలో నైతిక ప్రమాణాలు ఎంత కీలకమో చూపిస్తోంది. ప్రత్యేకంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వంటి సంస్థల విషయంలో ఈ అంశం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే వేదికగా ఉన్న ఈ సంస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. అందుకే ఏ చిన్న వివాదం కూడా పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రెండే స్థానంలో తాత్కాలికంగా అలోయిస్ జ్వింగీ బాధ్యతలు చేపట్టడం, సంస్థ కొనసాగింపుకు అవసరమైన చర్యగా కనిపిస్తున్నా, దీర్ఘకాలికంగా సంస్థ ప్రతిష్టను పునరుద్ధరించడం పెద్ద సవాలుగా మారింది. అదే సమయంలో ఈ ఫైల్స్ విడుదలలో పారదర్శకత ఎంత వరకు ఉందనే ప్రశ్న కూడా లేవనెత్తబడుతోంది. దర్యాప్తు వివరాలు పూర్తిగా బయటకు రాకపోవడం.. సమాచారం గోప్యంగా ఉంచడం ఇవి మరోవైపు అనుమానాలను పెంచే అంశాలు. ప్రజలకు పూర్తి నిజాలు తెలియజేయకపోతే, ఊహాగానాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. మొత్తం మీద ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం ఒక వ్యక్తి లేదా కొన్ని రాజీనామాలకే పరిమితం కాదు. ఇది ప్రపంచ ఎలైట్ వ్యవస్థలో ఉన్న బలహీనతలను బహిర్గతం చేస్తున్న సంఘటనగా చూడాలి. సంస్థల విశ్వసనీయత, నాయకుల నైతిక బాధ్యత, పారదర్శకత ఈ మూడు అంశాలు భవిష్యత్తులో మరింత కఠినంగా పరీక్షించబడే అవకాశం ఉంది. ఈ పరిణామాలు గ్లోబల్ స్థాయిలో పరిపాలనా విధానాలపై, నాయకత్వ ప్రమాణాలపై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి.ఎప్పుడు ఎవరి బాగోతం బయట పడుతుందో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఇప్పటికే తప్పు అంగీకరించాడు. ఇక డొనాల్డ్ ట్రంప్ కూడా ఇందులో ఉన్నాడు. అయితే తాజాగా బయటపడిన ఈ ఫైల్స్ కారణంగా పలు కంపెనీల దిగ్గజాలు కూడా ఉన్నారు. వీరు రాజీనామా బాట పడుతున్నారు. తాజాగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే తన పదవికి రాజీనామా చేశారు, దవోస్ సమ్మిట్‌ల సంస్థకు ఇది భారీ దెబ్బ. హార్వర్డ్ యూనివర్సిటీ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ బహుమతి విజేత రిచర్డ్ ఆక్సెల్ కూడా బాధ్యతల నుంచి వైదొలిగారు. ఈ ముగ్గురూ ఎప్‌స్టీన్ ఈవెంట్స్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.వాల్ స్ట్రీట్ జెయింట్ గోల్డ్‌మన్ సాక్స్‌లో చట్టపరమైన విభాగం హెడ్ క్యాథీ రూమ్లెర్, హయాత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్జ్కర్ తమ స్థానాలు వదులుకున్నారు. గ్లోబల్ పోర్ట్ ఆపరేటర్ డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులాయెం, నార్వే అంబాసిడర్ మోనా జుహానీ కూడా రాజీనామా చేశారు. ఈ లిస్ట్ రోజుకొకకొనసాగుతోంది, ఫైనాన్షియల్ మార్కెట్లలో అనిశ్చితి పెరుగుతోంది.ఎప్‌స్టీన్ డాక్యుమెంట్స్‌లో 170+ ప్రముఖుల పేర్లు వచ్చాయి. ఇందులో పొలిటీషియన్లు, బిజినెస్ టైకూన్లు, సైంటిస్టులు ఉన్నారు. ఈ ఆరోపణలు సెక్సువల్ ట్రాఫికింగ్, ఇన్ఫ్లుయెన్స్ ఫెడ్లింగ్‌కు సంబంధించినవి. ఫైనల్ కోర్ట్ ఆర్డర్‌తో ఈ ఫైల్స్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాయి, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ రాజీనామాలు ఎంమనీనీ ఉద్యమం తర్వాత ఎలైట్ అకౌంటబిలిటీకి కొత్త ఎపాక్‌ను ప్రారంభిస్తున్నాయి. డబ్ల్యూఈఎఫ్ విశ్వసనీయత క్షీణించడంతో గ్లోబల్ పాలసీ చర్చలు ప్రభావితమవుతాయి. హార్వర్డ్‌లో నాయకత్వ షేకప్ విద్యా రంగంలో పరిణామాలకు దారితీస్తుంది. ఫైనాన్షియల్ రంగంలో గోల్డ్‌మన్ సాక్స్ షేర్లు 5 శాతం పడిపోయాయి, మార్కెట్ అనిశ్చితి పెరిగింది.

# తెలుగు భాషకు ఖండవల్లి సేవ



తెలుగునాట తెలుగు భాష నేర్చు కోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారం తో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహి త్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించా రు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శర వేగంగా రాసేవారు. మద్రాసు మెయి ల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు. ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 – జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతా మహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మిం చారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమ కొండ లోను పూర్తయ్యాయి. తరువాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాల లో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యాపకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథము లుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారం భించారు. ‘తెలుగుదుక్కి’ శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు. 1936లో ఎంఏ (తెలుగు సంస్కృ తం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయ ప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు. ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదల య్యాయి. 1957 నుంచి ఓరియం టల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభ మయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థు లు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగ తులు తీసుకునేవారు. ఉస్మానియా లో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర? సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హర విలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహా భారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారం భించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవ ల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన ‘ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము’ అనే చక్కని రచన చేశారు. సోదరు డు ఖండవల్లి బాలేందు శేఖరంతో కలసి తెలుగులోను, ఇంగ్లీషులోను రచించిన ‘ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి’ అమూల్యమైన గ్రంథం. హైదరాబాద్ లోని శ్రీకృష్ణదేవరాయ గాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతు లు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులు గా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. ‘నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం’ కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సంవత్సరాలు సాహిత్య సేవ చేసి, 1986, జూన్ 18న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశాలగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్సవాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.

# గర్వించదగ్గ సివిల్ సర్వెంట్

ఒక సాధారణమైన టైలర్ కుటుంబంలో జన్మించి సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుగులను ఎదుర్కొని భారతదేశం గర్వించదగిన స్థానంలో నిలిచారు పరికిపండ్ల నరహరి, ఐఏఎస్.తను పదవ తరగతి చదువుతున్న రోజుల్లోనే ఐఏఎస్ అధికారి కావాలని ధృఢ సంకల్పంతో... ఆ దిశగా అడుగులు వేస్తున్న క్రమంలో అడుగడుగున ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తన తండ్రితో మొదటి సారి ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ కోసం హైదరాబాద్ వెళ్ళినప్పుడు భోజనం చేయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిని ఈ రోజుకు కూడా పలు సందర్భాల్లో ఆయన గుర్తు చేసు కుంటారు. ఎన్ని కష్టాలు వచ్చిన తన గమ్యం ముందర అవి చిన్నగానే కనిపించేవనీ చెప్తారు. ఇంటి నుండి ప్రతి నెల డబ్బులు పంపించలేని పరిస్థితి ఉండడంతో నెలవారీ ఖర్చులకోసం ట్యూషన్స్ చెప్తూ ఇంజనీరింగ్ లో యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన గొప్పతనం ఆయనది. ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసేస్‌లో ఉత్తీర్ణత సాధించి ఒక సంవత్సరం పాటు సైంటిస్ట్ గా సేవలు అందించారు. ఆర్థిక ఇబ్బందుల వలన ఒక సంవత్సరం పాటు ఎఇూ ఉద్యోగం చేసి తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రభుత్వ స్టడీ సర్కిల్లో పూర్తి స్థాయిలో సివిల్స్ కోసం ప్రిపరేషన్ మొదలు పెట్టారు. 2001 లో సివిల్స్ లో ఆల్ ఇండియా 84వ ర్యాంక్ సాధించి మధ్య ప్రదేశ్ క్యాడర్ ఎఎా అధికారిగా నియమింపబడ్డారు. ఎన్నో ఆశలు, ఆశయాలతో ఆ స్థానంలో నిలిచిన వారు ప్రతి పోస్టింగ్ లో తన మార్క్ పనితనంతో ప్రజల మరియు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మన్ననలు పొందుతున్నారు. మునిసిపల్ కమిషనర్ మొదలుకొని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా మధ్య ప్రదేశ్ లోని ఎన్నో జటిలమైన సమ్యసలకు సమాధానంగా నిలిచారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించిన అవార్డులే వారి పని తీరుకు నిదర్శనం.నరహరి హమారా లాడ్లి లక్ష్మి యోజన(బంగారు తల్లి) పథకం రూపొందించారు. భేటీ బచావో – భేటీ పడావో పథకానికి పునాదులు వేసారు.సోషల్ మీడియా ద్వారా గ్రివియన్స్ మొదలుపెట్టిన మొదటి ఐఏఎస్ అధికారిగా నిలిచారు. హరియాలి (హరిత హారం) అనే కార్యక్రమంతో ఒకే రోజు లక్ష మొక్కలని నాటించారు. ఇండోర్ సిటిని స్వచ్ సర్వెక్షన్ లో క్లీనేస్ట్ సిటి ఆఫ్ ఇండియా గా నిలిపారు. ఇండోర్ జిల్లాని బహిరంగ మల మూత్ర విసర్జన రహిత జిల్లాగా నిలిపారు. గ్వాలియర్ జిల్లాలోని 95 శాతం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు జనసంద్రంగా ఉండే ప్రదేశాల్లో దివ్యాంగులకోసం కచ్చితంగా రాంప్ లు కట్టించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్స్ ద్వారా ఒక్క సంవత్సరంలో 36 లక్షల మంది యువకులకు బ్యాంకుల ద్వారా ఋణాలు ఇప్పించే కార్యక్రమం చేపట్టారు.నరహరి ఎన్నో రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్నారు. వికలాంగులకోసం వారు చేసిన సేవలను మరియు స్వచ్ సర్వెక్షన్ – ఇండోర్ కు గానూ కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రపతి అవార్డు అందించారు.ప్రతి సంవత్సరం భారతదేశ ఉత్తమ ఐఏఎస్ అధికారులలో పలు ఏజెన్సీస్ మరియు ప్రభుత్వం ఇచ్చే జాబితాలో టాప్ 5 ఐఏఎస్ అధికారిగా నిలిచారు.మధ్య ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తు అన్ని విజయాలు సాధించినప్పటికి తను పుట్టిన గడ్డకి సేవా చేయాలని ఆలోచనతో తన మిత్ర బృందం ద్వారా ఆలయ ఫౌండేషన్ ని స్థాపించి విద్యా, వైద్య మరియు ఉపాధి రంగాలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.మారుమూల గ్రామాల్లో, తండాల్లో మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నారు. తలసెమ్మియా పిల్లల కోసం రక్తదాన శిబిరాలు వందలాది కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.వెయ్యి మందికి పైగా వికలాంగులకు కృత్రిమ అవయవాలు, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలను అందించారు, నిరంతరాయంగా అందిస్తున్నారు. ఎన్నో పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో స్వయంగా వ్యక్తిత్వ వికాసా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా వేల సంఖ్యలో కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా చేపట్టారు.కార్పొరేట్ కంపెనీలలో యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.బసంతనగర్ లో శంకర వారి సహకారంతో ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి వేల సంఖ్యలో నిరంతరాయంగా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా అన్ని అవకాశాలు అందరికీ దక్కాలి, నిర్ణయాత్మకమైన స్థానాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉంటేనే సామాజిక న్యాయం జరుగుతుందని, నాయకులుగా ఎదిగే అవకాశం అందరికి రావాలని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే ఆలోచన ఉన్న యువతకి లీడర్షిప్ ట్రైనింగ్ క్లాసెస్ జన అధికార సమితి ద్వారా నిర్వహిస్తున్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని అవకాశాలు అన్ని వర్గాలు అందిపుచ్చుకొని విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నారు.

# స్కామ్ కథ కంచికేనా?

కథలన్నీ కంచికి చేరతాయో లేదోగానీ... రాజకీయ ప్రయోజనాలనాశించి పెట్టే కేసులన్నీ, సీబీఐ, ఈడీల సుదీర్ఘ దర్యాప్తు అనంతరం గాలికి కొట్టుకుపోతున్నాయి. ఆ వరసలో ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు తాజా ఉదాహరణ. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాలతోపాటు 23 మందిపై అవినీతి, కుంభకోణం ఆరోపణలు చేస్తూ 2022లో సీబీఐ దాఖలు చేసిన కేసులో అందరూ నిర్దోషులని ఢిల్లీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సీబీఐకి చెంపపెట్టు. పనిలో పనిగాతెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కవితను కూడా నిందితురాలిగా చేర్చారు. ఆమె సైతం ఇప్పుడు నిర్దోషిగా తేలారు. 2021లో ఢిల్లీ ప్రభుత్వం కొందరికి లబ్ధి చేకూరేలా మద్యం విధానం తీసుకొచ్చిందంటూ ఈ కేసు అల్లారు. అధికారంలో కొచ్చిన ఏ రాజకీయ పక్షమైనా అమల్లో ఉన్నవాటిని కాదని, తమ ఆలోచనలకు అనుగుణంగా కొత్త విధానాలు ప్రవేశపెడుతుంది. అవన్నీ సరైనవి కాకపోవచ్చు. వాటి వెనక స్వీయ ప్రయోజనాలుండొచ్చు. ఆ నిర్ణయాల పర్యవసానంగా ఖజానా నష్టపోతే, ప్రజల ప్రయో జనాలు దెబ్బతింటే చర్యలు తీసుకోవాల్సిందే. వాటినెవరూ ప్రశ్నించరు. కానీ అందుకు తగిన మౌలిక ఆధారాలు, ప్రాతిపదిక ఉండాలి. విధానం మార్చడం దానికదే ఒక కుంభ కోణంగా చిత్రించటం, ఆ పేరిట కేసులు, అరెస్టులతో వేధించటం, ఏళ్ల తరబడి దర్యాప్తు, చివరకు నిరూపించలేక న్యాయస్థానాలతో చీవాట్లు తినడం ఏం మర్యాద? ఇందువల్ల దర్యాప్తు సంస్థల విశ్వసనీయత దెబ్బతినడం లేదా? తాత్కాలికంగా మీడియాలో భారీ యెత్తున ప్రచారం జరగొచ్చు. నిప్పు లేనిదే పొగ రాదని జనం అభిప్రాయపడేలా చేయొచ్చు. ఎన్ని చేసినా ఆరోపణల్ని రుజువు చేయటం అంతిమంగా దర్యాప్తు సంస్థ బాధ్యత. పత్రికల్లో రోజుల తరబడి పతాక శీర్షికలు ఆక్రమించి, టీవీ చానెళ్లలో గంటల తరబడి చర్చలకు కారణమైన కేసులు చివరకు దూదిపింజెల్లా తేలిపోవటం, గాలి పోగేయటం తప్ప ఇందులో ఆవగింజంతైనా వాస్తవం లేదని తేలడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇక ఈ కేసుల్ని ఆధారం చేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఎవరికివారు ఇష్టానుసారం వ్యాఖ్యా నాలు చేయటం, అవమానించేలా శీర్షికలు పెట్టడం మరో ప్రహసనం. ఎవరికీ తెలియని ‘సౌత్ గ్రూప్’ను సృష్టించి, దానికి లబ్ధి కలిగేలా కేజ్రీవాల్ ప్రభుత్వం కొత్త మద్యం విధానం తెచ్చిందని, ఇందులో రూ. 100 కోట్లు చేతులు మారాయని ఆరోపిస్తూ అప్పటి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సీబీఐ విచారణకు ఆదేశించారు. 2023 ఫిబ్రవరిలో మనీశ్ సిసోడియానూ, 2024 మార్చిలో కవితనూ, కేజ్రీవాల్‌నూ అరెస్టు చేశారు. అన్ని కేసుల్లో మాదిరే ఇక్కడ కూడా మనీశ్ సన్నిహితుడు దినేశ్ అరోరా, ఏపీకిచెందిన మాగుంట రాఘవరెడ్డి, శరత్ చంద్రారెడ్డి వంటివారిని అప్రూవర్లుగా మార్చుకున్నారు. ఈ ముగ్గురూ పూసగుచ్చినట్టు చెప్పారంటూ లీకులిచ్చారు. కానీ అలా అంటే సరిపోదు... వాటిని ధ్రువపరిచే సాక్ష్యాలుండాలి. కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపిస్తే కాదు... అంత మొత్తం ఎలా ప్రయాణించిందో, ఏయే ఖాతాలకు మళ్లిందో చూపాలి. అడుగడుగునా ఆధారాలుండాలి. ఫలానా అంశాలు రాబట్టామని ఏకరువు పెట్టినంత మాత్రాన కుదరదు. వాటిమధ్య పరస్పర సంబంధాన్ని సందేహాతీతంగా రుజువు పరచాలి. ఆ సంగతలా ఉంచి కనీసం అవినీతి నిరోధకచట్టం సెక్షన్ 7, 13 కింద ఆరోపించిన లంచం ఆరోపణల్ని కూడా సీబీఐ ప్రాథమికంగా నిరూపించలేకపోయింది. అందుకే కాబోలు దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన చర్యకు కోర్టు ఆదేశించింది. అయితే ఈ కేసులో సీబీఐ అప్పీలుకెళ్లింది.

బిజినెస్

## యూజర్లు సేఫ్.. మోసాలకు చెక్!




భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ వినియోగదారులకు సురక్షితమైన మెసేజింగ్ అనుభవాన్ని అందించడానికి గూగుల్‌తో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది. దీంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్‌ను గూగుల్ రిచ్ కమ్యూనికేషన్స్ సర్వీసెస్ (=జూ) ప్లాట్‌ఫామ్ ఒ స్పామ్ ఫిల్టరింగ్‌తో కలపడం ద్వారా వినియోగదారులకు మెరుగైన రక్షణ కలిగిన మెసేజింగ్ సేవలను అందించనున్నారు. గత 1.5 సంవత్సరాలుగా.. ఎయిర్‌టెల్ స్పామ్ కాల్స్ అండ్ డిజిటల్ మోసాలపై పోరాడుతోంది. ఏఐ బేస్డ్ విధానాలను ఉపయోగించి కంపెనీ ఇప్పటి వరకు 71 బిలియన్ స్పామ్ కాల్స్, 2.9 బిలియన్ స్పామ్ ాామీలను అడ్డుకుంది. దీంతో సంస్థ ఆర్థిక నష్టాల విలువ 68.7 వరకు తగ్గాయి. ఇది వినియోగదారుల పట్ల కంపెనీకున్న నిబద్ధతను స్పష్టంగా చూపిస్తుంది. అయితే.. టెలికాం నెట్‌వర్క్‌లకు ఉన్న భద్రతా ప్రమాణాలు ఇతర మెసేజింగ్ యాప్స్‌లో పూర్తిగా అమలు కావడం లేదు. దీనిని అదనుగా తీసుకుని కొందరు సైబర్ నేరగాళ్లు ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. స్పామ్ మెసేజస్ పంపిస్తున్నారు. ఇలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఎయిర్‌టెల్.. గూగుల్‌తో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది. మొత్తం మీద వినియోగదారుల భద్రతకు సంస్థ గొప్ప నిర్ణయం తీసుకుంది.

**ఉపయోగాలు**

సందేశం పంపిన వారి గుర్తింపును చెక్ చేయవచ్చు.

వినియోగదారుల డీఎన్‌డీ సెట్టింగ్స్‌కు అనుగుణంగా మెసేజ్‌లను ప్రకటన లేదా అవసరమైన మెసేజ్‌లుగా వేరు చేసుకోవచ్చు.

స్పామ్ బిజినెస్ మెసేజ్‌లు మీ ఫోన్‌కు రాకుండా చేసుకోవచ్చు.

హానికరమైన లేదా మోసపూరిత లింకులను ముందుగానే గుర్తించి బ్లాక్ చేసుకోవచ్చు.

## ఐదేండ్లలో 500 నెక్సా స్టూడియోలు

కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ ఇండియా.. ప్రీమియం రిటైల్ చెయిన్ నెక్సాను భారీ స్థాయిలో విస్తరించబోతున్నది. 2030-31 నాటికి దేశవ్యాప్తంగా నెక్సా స్టూడియోల సంఖ్యను 700కి పెంచబోతున్నట్టు కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. తన 200 అవుట్‌లెట్‌ను హర్యానాలో శుక్రవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..కంపెనీ మొత్తం విక్రయాల్లో 25-30 శాతం చిన్నగా ఏర్పాటు ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్ల నుంచి సమకూరుతుండటంతో వీటిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. గడిచిన ఏడాదిన్నరలో ప్రతి మూడు రోజులకు ఒక నెక్సా స్టూడియో(అవుట్‌లెట్)ను ప్రారంభించినట్టు చెప్పారు. కంపెనీ మొత్తం విక్రయాల్లో నెక్సా నుంచి 40 శాతం సమకూరుతుండగా, మిగతా 60 శాతం అరెనా షోరూంల నుంచి లభిస్తున్నాయని తెలిపారు. చిన్న స్థాయిలో ఏర్పాటు చేయనున్న నెక్సా స్టూడియోల్లో ప్రీమియం అనుభూతి కల్పించనున్నట్టు, ముఖ్యంగా మెట్రోలు, ఈవీ చార్జింగ్ సదుపాయం కూడా ఈ స్టూడియోలో ఉంటుందన్నారు. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన తన తొలి ఈ-విటారా ఎస్‌యూవీ కోసం చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నది.

# నయా కార్లు, ఫుల్ జోష్..

## మార్చిలో విడుదలకానున్న పలు మాడళ్లు

**న్యూఢిల్లీ :** దేశీయ రోడ్లపైకి మరికొన్ని కార్లు దూసుకుపోవడానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే పలు వాహనాలతో కొనుగోలుదారులను ఆకట్టుకున్న దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలు వచ్చే నెలలో మరిన్ని వాహనాలను విడుదల చేయబోతున్నాయి. వీటిలో లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్‌తోపాటు రెనో, ఆడీ, స్కోడా, టయోటా సంస్థలు ఉన్నాయి. చౌకైన ఎస్‌యూవీతోపాటు ప్రీమియం లగ్జరీ కార్లున్నాయి. వీటి వివరాలు..










**రెనో డస్టర్ సరికొత్తగా..**

ఫ్రెంచ్‌నకు చెందిన రెనో డస్టర్ మళ్లీ దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టబోతున్నది. మార్చి 17న ఈ కారును ప్రవేశపెడుతున్నట్టు రెనో ప్రకటించింది. 2022లో ఈ మాడల్‌ను ఉపసంహరించుకున్న సంస్థ మళ్లీ నాలుగేండ్ల తర్వాత అందుబాటులోకి తీసుకొస్తున్నది. రెండు టర్బో-పెట్రోల్ ఇంజిన్: 100 హెచ్‌పీ, 1 లీటర్, 163 హెచ్‌పీ, 1.3 లీటర్ ఫోర్-సిలిండర్‌తో తీర్చిదిద్దింది. ఈ రెండు మాడళ్లలో ఆరు మాన్యువల్ గేర్లు, ఇతర టెక్నాలజీ ఫీచర్లు ఉన్నాయి. వీటితోపాటు వచ్చే దీపావళి నాటికి 1.8 లీటర్ల ఇంజిన్ సామర్థ్యం కలిగిన మరో మాడల్‌ను కూడా తీసుకొస్తున్నది.

**బెంజ్-వీ క్లాస్**

జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్..మరొకసారి వీ-క్లాస్ మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది. వచ్చేవారంలో విడుదల కానున్న ఈ కారు నాలుగేండ్ల క్రితం ఉపసంహరించుకున్నది. ఆరుగురు, ఎనిమిది మంది కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ కారును పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌తో తీర్చిదిద్దింది. లెక్సస్ ఎల్‌ఎం, ఎంజీ ఎం9, టయోటా వల్ఫైరెలకు పోటీగా సంస్థ ఈ మాడల్‌ను తీసుకొస్తున్నది.

**ఆడీ ఎస్‌క్యూ8**

జర్మనీకి చెందిన మరో సంస్థ ఆడీ..ఎస్‌క్యూ8 మాడల్‌ను వచ్చే నెల 17న అందుబాటులోకి తీసుకురాబోతున్నది. 4.0 లీటర్ ట్విన్-టర్బో వీ8, ఆర్‌ఎస్ క్యూ8 తయారైన ఈ మాడల్ కేవలం 4.1 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. ఈ మాడల్‌లో 8 స్పీడ్ ఆటోమేటిక్ గేర్లు ఉన్నాయి.

**స్కోడా కుషక్ ఫేస్ లిఫ్ట్**

స్కోడా తన మాడల్ కుషక్‌ను మార్చి నెలలో విడుదల చేయబోతున్నది. డిజైనింగ్ పరంగా భారీ మార్పులు చేసిన ఈ మాడల్‌ను యువత కోరుకుంటున్న విధంగా తీర్చిదిద్దింది. పానోరామిక్ సన్‌రూఫ్, 115 హెచ్‌పీ 1 లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్, 8 స్పీడ్ గేర్లను ఆటోమేటిక్‌గా మార్చుకునే అవకాశం ఉన్నది. దీంతోపాటు 150 హెచ్‌పీల శక్తినివ్వనున్న 1.5 లీటర్ టర్బో మాడల్‌లో 7 స్పీడ్ డీసీటీ గేర్లు ఉన్నాయి.

**టయోటా మరో ఈవీ**

దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని టయోటా మరో ఈవీని విడుదల చేయడానికి సిద్ధమైంది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యంతో ఈ మాడళ్లను తయారు చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 440 కిలోమీటర్ల నుంచి 543 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. మారుతి ఇటీవల విడుదల చేసిన ఈ-విటారాకు పోటీగా సంస్థ ఈ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నది.

## 1.52 కోట్లకు విమాన ప్రయాణికులు



దేశీయ విమానప్రయాణికులు భారీగా పెరుగుతున్నారు. జనవరి నెలలో 1.524 కోట్ల మంది ప్రయాణించారని పౌర విమానయాన నియంత్రణ మండలి డీజీసీఏ తన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ప్రయాణించిన వారితో పోలిస్తే 4.36 శాతం పెరిగారని తెలిపింది. వీరిలో ఇండిగో, ఎయిర్ ఇండియా గ్రూపు, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ విమానాల్లో 1.46 కోట్ల మంది ప్రయాణించారని తెలిపింది. పైలెట్లపై కఠిన నిబంధనల కారణంగా ఇండిగో మార్కెట్ వాటా 4 శాతం తగ్గి 63.6 శాతానికి పడిపోయింది. గత నెలలో ఇండిగో 97.04 లక్షల మంది విమాన ప్రయాణికులను తమ గమ్యస్థానానికి చేర్చింది. అలాగే ఎయిర్ ఇండియా మార్కెట్ వాటా కూడా 3 శాతం తగ్గి 26.5 శాతానికి పరిమితమైంది. జనవరి నెలలో ఆకాశ ఎయిర్ రికార్డు స్థాయి 93.2 శాతం సీటింగ్ కెపాసిటీతో విమాన సర్వీసులను నడిపింది. ఇండిగో 87.7 శాతం సీటింగ్ కెపాసిటీ కలిగివున్నది.

## అదానీ గ్రీన్ ఎనర్జీకి నార్జెస్ బ్యాంక్ గుడ్‌బై!




తమ పోర్ట్‌ఫోలియో నుంచి అదానీ గ్రీన్ ఎనర్జీ(ఏజీఈఎల్)ను తప్పించనున్నట్లు నార్వేకు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ నార్జెస్ బ్యాంక్ పేర్కొంది. ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో షేర్లను విక్రయించనున్నట్లు తెలియజేసింది. ఇలాంటి ఆరోపణలతోనే 2024 మే నెలలోనూ సంస్థ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ షేర్లను వదిలించుకుంది. నార్జెస్ బ్యాంక్ 2020 జూలైలో తొలిసారి ఏజీఈఎల్ షేర్లను కొనుగోలు చేసింది. షేరుకి రూ. 341 ధరలో వీటిని సొంతం చేసుకోగా.. ప్రస్తుతం షేరు రూ. 944 వద్ద కదులుతోంది. కాగా.. గతంలోనూ నార్వేజియన్ వెల్త్ ఫండ్ వివిధ కారణాలతో దేశీ బ్లూచిప్స్ ఐటీసీ, ఎల్‌అండ్‌టీ, ఎన్‌హెచ్‌పీసీ, ఎన్‌టీపీసీ, వేదాంతాలను పోర్ట్‌ఫోలియో నుంచి తప్పించింది.

# బ్రెవిస్, స్టబ్స్ ధనాధన్..

# ఏడో విజయంతో సెమీస్‌కు దక్షిణాఫ్రికా!

పొట్టి ప్రపంచకప్‌లో ఆధిపత్యం కొనసాగిస్తున్న దక్షిణాఫ్రికా అజేయంగా సెమీస్‌కు దూసుకెళ్లింది. నాకౌట్ దశలో బలమైన భారత్, వెస్టిండీస్‌ను చిత్తు చేసిన సఫారీ టీమ్.. ఆదివారం చివరి మ్యాచ్‌లోనూ పంజా విసిరింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జింబాబ్వేను వణికిస్తూ.. 5 వికెట్లతో జయభేరి మోగించింది. స్వల్ప ఛేదనలో డెవాల్డ్ బ్రెవిస్(41) రెచ్చిపోగా.. జార్జ్ లిండే(30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్)లు హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో విజయతీరాలకు చేర్చారు. రెండేళ్ల క్రితం బార్బడోస్‌లో చేజారిన ప్రపంచకప్‌ను పట్టేసేందుకు దక్షిణాఫ్రికా ఒక్కో అడుగు బలంగా వేస్తోంది. లీగ్ దశను అజేయంగా.. అపై నాకౌట్‌లోనూ వరుస విజయాలతో గ్రూప్ ఏ నుంచి సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన ఆ జట్టు చివరి మ్యాచ్‌లోనూ గర్జించింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జింబాబ్వేను ఉతికేసింది.

తొలుత ప్రత్యర్థిని 153కే కట్టడి చేసిన సఫారీలు.. ఆపై ధనాధన్ ఆటతో లక్ష్యాన్ని కరిగించారు. డెవాల్డ్ బ్రెవిస్(0 తన స్టయిల్ విధ్వంసంతో విరుచుకపడి జింబాబ్వేను ఒత్తిడిలో పడేశాడు. సికిందర్ రజా(3-29) విజృంభణతో టాపార్డర్ కుప్పకూలినా.. జార్జ్ లిండే(30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్)లు హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో ప్రొటీస్ విజయాన్ని పరిపూర్ణం చేశారు. దాంతో.. 5 వికెట్ల తేడాతో గెలుపొందిన మర్క్‌రమ్ సేన ఏడు విజయాలతో సెమీస్ సమరానికి సై అంటోంది.

**18కే మూడు వికెట్లు**

ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్ క్వింటన్ డికాక్(0)ను వెనక్కి పంపిన సికిందర్ రజా(3-29) వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు.



స్లో డెలివరీతో ఎడెన్ మర్క్‌రమ్(4)ను బౌల్డ్ చేసిన జింబాబ్వే సారథి.. సఫారీ హిట్టర్లను నిలువరిస్తున్నాడు. 18కే మూడు వికెట్లు పడినా.. డెవిడ్ మిల్లర్(22), డెవాల్డ్ బ్రెవిస్(41)లు దూకుడైన ఆటతో జింబాబ్వే బౌలర్లను హడలెత్తించారు. మిల్లర్‌ను ముజరబని బోల్తా కొట్టించగా.. సిక్సర్లతో చెలరేగుతున్న బ్రెవిస్‌ను రజా పెవిలియన్ చేర్చాడు. దాంతో.. 101 వద్ద దక్షిణాఫ్రికా ఐదో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత జార్జ్ లిండే(30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్)లు ఆచితూచి ఆడారు. మరో వికెట్ పడకుండా చూసుకుంటూనే.. 50 ప్లస్ భాగస్వామ్యంతో 17.5 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

**రజా ఒక్కడే**

లీగ్ ఆసాంతం.. ఆపై.. నాకౌట్ తొలి రెండు మ్యాచుల్లో శుభారంభాలు ఇచ్చిన బంగ్లాదేశ్ ఓపెనర్లు దక్షిణాఫ్రికాపై మాత్రం తేలిపోయారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(15), మరుమని(7)లు విఫలమవ్వడంతో జట్టును ఆదుకునే బాధ్యత తీసుకున్నాడు కెప్టెన్ సికిందర్ రజా74). సఫారీ పేస్, స్పిన్ దళాన్నిదీటుగా ఎదుర్కొన్న అతడు.. జట్టు స్కోర్ 120 దాటించి వెనుదిరిగాడు. ఆఖర్లో మెరుపులతో జింబాబ్వే ప్రత్యర్థి ముందు 154 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.

## విశ్వవిజేత భారత్‌కు భారీ షాక్



మహిళల వన్డేల్లో విశ్వవిజేత అయిన భారత్‌కు ఊహించని షాక్ తగిలింది. జగజ్జేతగా అవతరించిన తర్వాతి సిరీస్‌లోనే మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా చేతిలో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆసీస్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. హోబర్ట్ వేదికగా ఇవాళ (మార్చి 1) జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో 185 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. అంతకుముందు రెండు వన్డేలను కూడా ఆస్ట్రేలియానే గెలిచింది. అయితే దీనికి ముందు ఆసీస్‌లోనే జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మాత్రం భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఇవాళ జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడుతున్న కెప్టెన్ అలైస్సా హీలీ (98 బంతుల్లో 158; 27 ఫోర్లు, 2 సిక్సర్లు), వికెట్ కీపర్ బ్యాటర్ బెత్ మూనీ (84 బంతుల్లో 106 నాటౌట్; 10 ఫోర్లు, సిక్స్) విధ్వంసకర శతకాలతో విరుచుకుపడ్డారు. జార్జియా వాల్ (62) అర్ధ సెంచరీతో రాణించగా.. ఆఖర్లో నికోలా కేరీ (15 బంతుల్లో 34 నాటౌట్; 4 ఫోర్లు, సిక్స్) బ్యాట్ ఝులిపించింది. మిగతా ప్లేయర్లలో ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 14, అన్నాబెల్ సదర్‌ల్యాండ్ 23, ఆష్లే గార్డ్‌నర్ 4, తహ్లియా మెక్‌గ్రాత్ 2, జార్జియా వేర్హమ్ ఒక్క పరుగు చేశారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా, శ్రీచరణి చెరో 2 వికెట్లు తీయగా.. రేణుకా ఠాకూర్, కశ్వీ గౌతమ్, దీప్తి శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.

స్పోర్ట్స్

## చిరస్మరణీయ శతకంతో జట్టును గెలిపించి.. సగర్వంగా వీడ్కోలు..!



ఆస్ట్రేలియా మహిళా జట్టు కెప్టెన్ అలీసా హీలీ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. మహిళా క్రికెట్ దిగ్గజాల్లో ఒకరైన హీలీ చిరస్మరణీయ శతకంతో జట్టును గెలిపించి.. పదహారేళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికింది. స్వదేశంలో భారత జట్టులో సిరీసే తనకు ఆఖరిదని ఇదివరకే ప్రకటించిన ఆమె.. వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి సగర్వంగా ఆట నుంచి వైదొలిగింది. కెరీర్ ఆఖరి మ్యాచ్‌లో జట్టున నడిపించడం.. ఏకంగా 158 రన్స్ చేయడం.. వన్డే ఛాంపియన్ భారత జట్టుపై 3-0తో సిరీస్ విజయం నిజంగా అద్భుతమే కదా. ఆసీస్ దిగ్గజ వికెట్ కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన అలీసా హీలీ 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. ఆసీస్ దిగ్గజ వికెట్ కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన అలీసా హీలీ 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. 2010లో న్యూజిలాండ్‌తో సిరీస్‌లో తను తొలి మ్యాచ్ ఆడింది. వికెట్ కీపర్‌గా, విధ్వంసక ఓపెనర్‌గా జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకున్న హీలీ మూడేళ్ల క్రితం కెప్టెన్సీ చేపట్టింది.మేగ్ లానింగ్ వీడ్కోలు పలికిన తర్వాత బాధ్యతలు చేపట్టిన తన.. యాషెస్ సిరీస్‌లో 16-0తో ఇంగ్లండ్‌పై అద్భుతమైన విజయాల రికార్డు నెలకొల్పింది. హీలీ సారథ్యంలో ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్‌లో, నిరుడు భారత్‌లో ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరింది. ఈ 16 ఏళ్లలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటివరకూ ఈ వెటరన్ బ్యాటర్ 162 టీ20లు, 126 వన్డేలు, 11 టెస్టులు ఆడింది. వికెట్ల వెనకాల చురుకుగా కదులుతూ టీ20ల్లో 126 మందిని ఔట్ చేసింది.

**మనసులో ఎన్నో భావోద్వేగాలు**

'భారత జట్టుతో ఆడబోయే సిరీసే నా కెరీర్లో చివరిది. సో.. మనసులో ఎన్నో భావోద్వేగాలు కలుగుతున్నాయి. నా దేశానికి ఆడడాన్ని ఇప్పటికీ ఇష్టపడుతున్నా. అయితే.. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన నాలోని పోరాట స్ఫూర్తి ఇప్పుడు తగ్గిపోయింది. అందుకే.. వీడ్కోలుకు సమయం వచ్చేసిందని భావిస్తున్నా. ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్‌లో నేను ఆడడం లేదు. సన్నద్ధతకు సమయం తక్కువ ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకున్నా. స్వదేశంలో భారత్‌తో వన్డే, ఏకైక టెస్టులో కెప్టెన్సీ వహించి నా కెరీర్‌ను ఘనంగా ముగించాలని అనుకుంటున్నా. నేను కచ్చితంగా నా సహచరులను మిస్ అవుతాను. వారితో కలిసి టీమ్ సాంగ్ పాడుతూ ఇన్నింగ్స్ ఆరంభించడం వంటివి మిస్ అవుతాను. ఆస్ట్రేలియా తరపున ఆడడం నాకు జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవం. బంగారం, ఆకుపచ్చ రంగు జెర్సీలో చివరి సిరీస్ ఆడబోతున్నందుకు గర్వంగా ఉంది' అని హీలీ తన రిటైర్మెంట్ వార్తను వెల్లడిస్తూ భావోద్వేగానికి లోనైంది. నిరుడు భారత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో రెండు శతకాలు బాదిన హీలీని మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో భారీ ధర పలుకుతుందని అందరూ ఊహించారు. కానీ, అనూహ్యంగా ఆసీస్ సారథిని ఏ ఫ్రాంచైజీ కొనలేదు. దాంతో.. ఒకింత బాధకు గురైన హీలీ ఇక వీడ్కోలుకు వేళైందని గ్రహించింది. మహిళా క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన హీలీని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బెర్గ్ ప్రశంసించాడు. మైదానం లోపలా, వెలుపలా యువతరాన్ని ప్రభావితం చేసేలా నడుచుకున్న ఆమెను 'ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్లలో ఒకరి'గా అభివర్ణించాడు.



# బుచ్చిబాబుని రామ్ చరణ్ అస్సలు వదలట్లేదు

మెగాహీరో రామ్ చరణ్ లేటెస్ట్ సినిమా 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకుడు. లెక్క ప్రకారం మార్చి 27న పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అని ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండేసరికి వాయిదా వేశారు. ఏప్రిల్ 30న థియేటర్లలో తమ మూవీ విడుదల కానుందని కొన్నిరోజుల క్రితం పోస్టర్ వదిలారు. తాజాగా ఓ వైపు చివరి దశ చిత్రీకరణ జరుగుతోంది. మరోవైపు డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు. తాజాగా ఆ వీడియోని చరణ్.. తన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

'ఏమది' అనే డైలాగ్ చెబుతున్న వీడియోని పోస్ చేసిన చరణ్.. ఇందులో దర్శకుడు బుచ్చిబాబుని కూడా ఓ రేంజులో ఆటాడుకున్నట్లు కనిపించాడు. 'చికిరి చికిరి పాటలో మోహిత్ చౌహన్ వాయిస్‌కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే ఆయనే పాడాడా అని డౌట్ వచ్చిందయ్యా. నా డబ్బింగ్‌లో అలా యాక్ట్ చేయకు' అని చరణ్ తెగ ఏడిపించేశాడు. ఈ వీడియో ఫన్నీగా అనిపిస్తూ అభిమానుల్ని ఎంటర్‌టైన్ చేస్తోంది. 'పెద్ది' నుంచి వచ్చిన తొలి పాట 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. సోమవారం(మార్చి 02) ఈ మూవీ నుంచి రెండో సాంగ్ రిలీజ్ కానుంది. ఇకపోతే స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో తీసిన ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్ర చేశారు. జగపతిబాబు, దివ్యేందు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.

# పెళ్లిపై స్పందించిన త్రిష.. నచ్చిన వ్యక్తి దొరికినప్పుడేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు. ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఆమె అభిప్రాయాలకు కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు వివిధ కోణాల్లో స్పందిస్తున్నారు. అయితే పెళ్లి విషయంలో సమాజపు ఒత్తిడికి లోనుకాకుండా, తన నిర్ణయాన్ని తాను తీసుకోవాలనే సందేశాన్ని త్రిష స్పష్టంగా ఇచ్చారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే, త్రిష ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకుపోతూనే, వ్యక్తిగత జీవితం విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారని చెప్పాలి. కాగా, ఈ మధ్య విజయ్ డైవర్స్ ఇష్యూలో త్రిష పేరు బయటకు రావడం హాట్ టాపిక్ అయిన విషయం విదితమే.





# అల్లు అర్జున్ అలా చెప్పేసరికి ఎగిరి గంతేశాను

సాధారణంగా యాంకర్స్, సీరియల్ నటులు.. సినిమాల్లో ఛాన్సులు దక్కించుకునేందుకు చాలానే కష్టపడుతుంటారు. వీళ్లలో కొందరికి అప్పుడప్పుడు ఊహించని అవకాశాలు దక్కుతూ ఉంటాయి. అలాంటి వాళ్లలో హరితేజ ఒకరు. 20కి పైగా సీరియల్స్‌లో నటించిన యాంకర్‌గానూ పలు ఈవెంట్స్ హోస్టింగ్ చేసింది. బిగ్‌బాస్ తొలి సీజన్‌లో పాల్గొని ఫినాలే వరకు వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత వరసగా పలు తెలుగు సినిమాల్లో సహాయ పాత్రల్లో కనిపించింది. కొన్నిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈమె.. అల్లు అర్జున్ మూవీలో ఛాన్స్ రావడంతో తను ఎలాంటి సాహసం చేశానో బయటపెట్టింది. 'అల్లు అర్జున్ పక్కన స్లిమ్, ఫెర్ఫెక్ట్‌గా కనిపించాలని పెద్ద నిర్ణయం తీసుకున్నాను. 'డీజే'(దువ్వాడ జగన్నాథం)లో అవకాశం వచ్చిన తర్వాత స్లిమ్‌గా కనిపించాలని వరసగా 15 రోజులు ఆహారం తినడం మానేశాను. కేవలం లిక్విడ్ డైటే తీసుకున్నాను. దాంతో కొంత సన్నబడి సినిమాలో బాగానే కనిపించాను. షూటింగ్ రేపు ఉందనగా ముందురోజు ఉత్సాహంతో నిద్ర కూడా పట్టలేదు. ఇక సెట్‌లో జరిగిన సంఘటన అయితే జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం. సెట్‌కి వెళ్లగానే అల్లు అర్జున్,నా దగ్గరకు వచ్చి 'బిగ్‌బాస్'లో నీ ఫెర్ఫార్మెన్స్ చూశాను. నీ వర్క్ చాలా నచ్చింది' అని అన్నారు. ఆ మాట వినగానే ఎగిరి గంతేశాను' అని హరితేజ.. బన్నీతో పనిచేసిన అనుభవం గురించి చెప్పుకొచ్చింది. బిగ్‌బాస్ షో నుంచి బయటకొచ్చిన తర్వాత అఆ, రాజా ది గ్రేట్ తదితర సినిమాల్లో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు హరితేజ చేసింది. తర్వాత పెళ్లి చేసుకుంది. కొన్నాళ్ల క్రితమే కూతురు పుట్టడంతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. బిగ్‌బాస్ 8వ సీజన్?లో వైల్డ్ కార్ట్ ఎంట్రీగా మళ్లీ వచ్చింది గానీ పెద్దగా మెప్పించకలేకపోయింది. ఏదేమైనా బన్నీ గురించి చెప్పి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఒక్కటి తప్పితే మిగతా వాటి పరిస్థితి సేమ్





సాధారణంగా ఫిబ్రవరి నెలలో టాలీవుడ్ పెద్ద సినిమాలేం రిలీజ్ పెట్టుకోవు. ఎందుకంటే అంతకు కొన్నిరోజుల ముందే సంక్రాంతి ఉంటుంది. ఆ టైంలో స్టార్ హీరో తమ మూవీస్ విడుదల చేసి ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంటారు. దీంతో ఫిబ్రవరిలో దాదాపుగా మిడ్ రేంజ్ లేదా చిన్న చిత్రాలే విడుదల అవుతుంటాయి. ఈసారి కూడా అలానే వచ్చాయి కానీ ఓ సెంటిమెంట్ బ్రేక్ అయింది. ఇంతకీ ఏంటి విషయం? ఫిబ్రవరి తొలివారంలో చిన్న సినిమాలు చాలానే వచ్చాయి. వాటిలో కాస్తోకూస్తో చెప్పుకదగ్గది అంటే గుణశేఖర్ తీసిన 'యుఫోరియా'నే. చాన్నాళ్ల తర్వాత తన స్టైల్ మార్చి, ట్రెండీ యూత్ సబ్జెక్ట్‌తో మూవీ తీసినప్పటికీ ఫ్లాప్ అయింది. కమ్ బ్యాక్ ఇద్దామనుకున్నా సీనియర్ దర్శకుడికి నిరాశే ఎదురైంది. ఇవి కాకుండా విత్ లవ్, బరాబర్ ప్రేమిస్తా, ఆపరేషన్ పద్మ, బ్లడ్ రోజెస్, లగ్గం టైమ్, ఎర్రచీర తదితర మూవీస్ రిలీజయ్యాయి కానీ ఇవన్నీ కూడా డిజాస్టర్స్ అయ్యాయి. రెండోవారం విశ్వక్ సేన్-అనుదీప్ కాంబోలో 'ఫంకీ', సంతోష్ శోభన్ 'కపుల్ ఫ్రెండ్లీ' రిలీజ్ కాగా.. వీటిలో హిట్ అవుతుందనుకున్న ఫంకీ ఘోరమైన డిజాస్టర్ అయింది. ఏ మాత్రం అంచనాల్లేని 'కపుల్ ఫ్రెండ్లీ' సక్సెస్ అందుకుంది. హిట్ అనిపించుకుని ఊహించిన దానికంటే కాస్త ఎక్కువగాగనే కలెక్షన్స్ సొంతం చేసుకుంది. సీనియర్ నటుడు అర్జున్ దర్శకుడిగా మారి, కూతురినే హీరోయిన్‌గా పెట్టి తీసిన 'సీతా పయనం' కూడా ఫ్లాప్ అయింది. వీటితో పాటు అమరావతికి ఆహ్వానం, స్కై, నిలవే కూడా ఏ మాత్రం నిలబడలేకపోయాయి. మూడోవారంలో సుహాస్ 'హే బలవంత్', నవాబ్ కేఫ్ మూవీస్ వచ్చాయి. వీటిలో సుహాస్ సినిమా బాగుందని అన్నారు గానీ జనాలు ఎందుకో దీన్ని లైట్ తీసుకున్నారు. ఇక నవాబ్ కేఫ్ అయితే తొలిరోజుకే ఫ్లాప్ టాక్ ముద్ర వేయించుకుంది. చివరి వారం శ్రీ విష్ణు హీరోగా నటించిన 'విష్ణు విన్యాసం' అనే కామెడీ మూవీ రిలీజైంది. సోలో విడుదల కావడంతో ఏమైనా కలిసొస్తుందేమో అనుకున్నారు. ఇందులో కామెడీ ఏ మాత్రం నవ్వేలా లేకపోవడంతో జనాలు దీన్ని కూడా రిజెక్ట్ చేసినట్లే కనిపిస్తున్నారు. రేపటికల్లా దీని అసలు రిజల్ట్ ఏంటనేది తేలుతుంది. ఓవరాల్‌గా ఫిబ్రవరి నెలలో 20 సినిమాలు, థియేటర్లలోకి వస్తే ఒక్క 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రమే ఆకట్టుకుంది. కానీ ఇది మరీ అంత సూపర్ హిట్ అయితే కాలేకపోయింది. గత కొన్నాళ్ల నుంచి తీసుకుంటే 2020లో భీష్మ, 2021లో ఉప్పెన, 2022లో డీజే టిల్లు, 2023లో సర్, 2024లో ఊరిపేరు భైరవకోన, 2025లో తండేల్.. సక్సెస్ కావడంతో పాటు మంచి వసూళ్లు కూడా అందుకున్నాయి. ఈసారి మాత్రం అలాంటి మ్యాజిక్ ఏ సినిమా విషయంలోనూ జరగలేదు. తద్వారా కొన్నేళ్ల పాటు సాగిన సెంటిమెంట్ బ్రేక్ అయింది!

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,